# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,135 | పేజీలు -12 | శుక్రవారం - 13 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD. circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## దుబాయ్ డౌన్ టౌన్ పై డ్రోన్ దాడి..



దుబాయ్ అల్ బదా నివాస ప్రాంతంపై డ్రోన్ దాడి

క్రీక్ హార్బర్ ప్రాతంలోని ఓ భవనాన్ని ఈ తెల్లవారుజామున ఢీకొన్న మరో డ్రోన్

రియాద్‌లోని డిప్లొమాటిక్ క్వార్టర్ వైపు వచ్చిన డ్రోన్ ను కూల్చివేసిన సౌదీ బలగాలు

## యుద్ధం వల్ల అమెరికాకు భారీగా ఖర్చు.. తొలి 6 రోజుల్లోనే లక్ష కోట్లు

ఇరాన్ పై దాడులకు అత్యాధునిక మిస్సైల్లు ప్రయోగిస్తున్న అగ్రరాజ్యం



యుద్ధం సుదీర్ఘంగా కొనసాగే సూచనలతో అదనపు నిధుల కోసం ట్రంప్ సర్కార్ వేట

మరో 50 బిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయించాలని కాంగ్రెస్ కు ప్రతిపాదనలు

## అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం ఆగాలంటే.. ఇరాన్ మూడు షరతులు!



అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం ముగింపునకు మూడు షరతులు పెట్టిన ఇరాన్

తమ హక్కులను గుర్తించి, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

## కల్వకుంట్ల కవిత ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు



- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం
- 16వ తేదీన విచారణకు హాజరు కావాలంటూ సమన్లు ఇచ్చిన సీబీఐ
- దీనిపై తన లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నానన్న కవిత



## తెలంగాణ డీజీపీ రేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు..

### ముందు వరుసలో సీవీ ఆనంద్

- ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్న డీజీపీ శివధర్ రెడ్డి
- ముగ్గురు పేర్లతో కూడిన ప్యానల్‌ను ఖరారు చేసిన యూపీఎస్సీ ఉన్నత స్థాయి కమిటీ
- జాబితాలో సీవీ ఆనంద్, వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ (డీజీపీ) ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఢిల్లీలో జరిగిన యూపీఎస్సీ ఉన్నత స్థాయి

# చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే చాలా ఇష్టం

## సినీ ఇండస్ట్రీకి గుడ్‌న్యూస్: హైదరాబాద్‌కు నెట్ ఫ్లిక్స్...

- ★ ఐలైన్ స్టూడియోను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, రానా
- ★ హైటెక్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి
- ★ హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ రావడం అంటే సాక్షాత్తు హాలీవుడ్ ఇక్కడికి వచ్చినట్టే అన్న సీఎం
- ★ నెట్‌ఫ్లిక్స్‌కు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ




హైదరాబాద్: ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా ఉన్న నెట్‌ఫ్లిక్స్ సంస్థ హైదరాబాద్‌కు వచ్చేసింది. హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. నెట్ ఫ్లిక్స్ వచ్చింది అంటే హాలీవుడ్ కూడా హైదరాబాద్‌కు వచ్చినట్టే అని సీఎం అన్నారు. ఈ ప్రాంతం టాలీవుడ్, బాలీవుడ్ కాకుండా హాలీవుడ్ కూడా రావాలని మొదటి నుంచి బలంగా కాంక్షిస్తున్నట్లు తెలిపారు. 'నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు భారత్ ఫ్యూచర్ సిటీలో అవసరమైన స్థలం కేటాయించడానికి మిగతా.. 2లో

## పర్యాటకానికి పారిశ్రామిక హోదా..

# అమరావతిలో క్రియేటివ్ సిటీ

అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నిర్ణయం

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్టు ప్రకటన

అభివృద్ధికి అటవీ శాఖ సహకరించడం లేదని తీవ్ర అసంతృప్తి

హిందూపురం వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీ ఏర్పాటుకు యోచన

5 ఎకరాల వరకు భూకేటాయింపు అధికారం కలెక్టర్లకు




అమరావతి: జిల్లా కలెక్టర్ల రెండో రోజు సమావేశంలో సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై కీలక దిశానిర్దేశం చేశారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాల కల్పనలో అడ్డంకులను తొలగించడంపై ప్రధానంగా దృష్టి సారించారు. మిగతా.. 2లో

## ఇది ప్రారంభం మాత్రమే...

## గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది

దేశానికి ఇంధన సంక్షోభం ముంచుకొస్తోందని రాహుల్ గాంధీ హెచ్చరిక

గ్యాస్, పెట్రోల్, ఎల్పీజీ సరఫరాలో తీవ్ర సమస్యలు తప్పవని ఆందోళన

ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాలే ఈ పరిస్థితికి కారణమని విమర్శ

ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సూచన


ఈ అంశంపై మాట్లాడేందుకు లోక్‌సభలో అనుమతి నిరాకరించారని వెల్లడి



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే మిగతా.. 2లో

## ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా నిలదీస్తాం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి, కార్మికులకు అన్యాయం చేస్తోంది
- ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోంది
- అరకొర నిధులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయం



హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీశ్‌రావు అన్నారు. టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆయన్ను కలిసి ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మిగతా.. 2లో



## వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజలు సొత్తు

- వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం.. జగన్ భావోద్వేగం!
- 2021 మార్చి 12న ఆవిర్భవించిన వైసీపీ
- తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో మిన్నంటిన వేడుకలు
- నల్లకాల్వలో ఇచ్చిన మాట కోసమే పార్టీ పుట్టిందన్న జగన్
- వైసీపీ అభిమాని కాలర్ ఎగిరేసేలా పార్టీ భవిష్యత్తు ఉంటుందన్న జగన్
- విలువలు, విశ్వసనీయతకు పార్టీ కట్టుబడి ఉంటుందన్న వైసీపీ అధినేత

## వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా

# జరగడానికి వీల్లేదు

## కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సమీక్ష
- వడదెబ్బ మరణాలు నివారించాలని స్పష్టమైన ఆదేశం
- వైద్యంలో ఏఐ, టెక్నాలజీ వినియోగాన్ని పెంచాలని సూచన
- 108 అంబులెన్సులు వేగంగా చేరేలా చర్యలు చేపట్టాలి
- ఉపాధి కూలీలు, పశువుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టీకరణ




అమరావతి: ఈసారి వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. వడగాలుల కారణంగా రాష్ట్రంలో ఒక్క మరణం కూడా సంభవించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. అమరావతిలో రెండో రోజు కొనసాగుతున్న 6వ జిల్లాల కలెక్టర్ల సదస్సులో ఆయన వైద్యారోగ్యం, మిగతా.. 2లో

## ఇఫ్తార్ విందులు సరే...

# రంజాన్ తోఫా ఏది?

రంజాన్ తోఫా ఇవ్వకుండా ఇఫ్తార్ విందులు ఎందుకని ప్రభుత్వానికి ప్రశ్న




చంద్రబాబు మోదీకి, బీజేపీకి భయపడుతున్నారని ఆరోపణ

మైనారిటీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వానిది బూటకమని విమర్శ

వెంటనే పేద ముస్లింలకు తోఫా పంపిణీ చేయాలని డిమాండ్

అమరావతి: ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులు బాగానే ఉన్నాయని, కానీ పేద ముస్లింలకు ఇస్తానన్న 'రంజాన్ తోఫా' సంగతేంటని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు మిగతా.. 2లో

## దుబాయ్ డౌన్ టౌన్ పై డ్రోన్ దాడి..

### దుబాయ్ అల్ బదా నివాస ప్రాంతంపై డ్రోన్ దాడి

ఢిల్లీ: గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను ఉధృతం చేస్తోంది. తాజాగా, దుబాయ్ సహా పలు గల్ఫ్ నగరాల్లో డ్రోన్ దాడులు, పేలుళ్లు సంభవించాయి. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ ప్రారంభించిన ఈ ప్రతిదాడులు ఇప్పుడు గల్ఫ్ దేశాల ఆర్థిక వ్యవస్థను, భద్రతను కలవరపెడుతున్నాయి.

తాజా దాడులకు సంబంధించిన కొన్ని వివరాలు:

దుబాయ్ డౌన్ టౌన్ లోని అల్ బదా నివాస ప్రాంతంలో డ్రోన్ పేలుడు జరిగినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ దాడితో ఆకాశంలో పొగ మేఘాలు కమ్ముకున్నాయి. అయితే ఈ దాడిలో ఎవరికీ గాయాలు కాలేదని దుబాయ్ మీడియా తెలిపింది. మరోవైపు దుబాయ్ క్రీక్ హార్బర్ ప్రాంతంలోని ఓ భవనాన్ని ఈ తెల్లవారుజామున ఒక డ్రోన్ ఢీకొట్టింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు. దుబాయ్ తీరంలో ప్రయాణిస్తున్న ఒక కంటైనర్ షిప్ పై గుర్తుతెలియని క్షిపణి దాడి జరగడంతో స్వల్పంగా మంటలు చెలరేగాయి. షిప్పులోని సిబ్బంది అందరూ క్షేమంగా ఉన్నట్లు సమాచారం. బహ్రెయిన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోని ముహర్రక్ ద్వీపంపై ఇరాన్ చేసిన దాడితో భారీ మంటలు చెలరేగాయి. జెట్ ఫ్యూయల్ ట్యాంకులు ఉన్న ప్రాంతం కావడంతో ప్రజలంతా కిటికీలు మూసివేసి ఇంట్లోనే ఉండాలని అధికారులు హెచ్చరించారు. కువైట్ లో ఒక నివాస భవనాన్ని ఇరాన్ డ్రోన్ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. కువైట్ గగనతలాన్ని ఉల్లంఘించిన మరికొన్ని డ్రోన్లను తమ వైమానిక దళం కూల్చివేసినట్లు కువైట్ రక్షణ శాఖ తెలిపింది. సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని డిప్లొమాటిక్ క్వార్టర్ (రాయబార కార్యాలయాల ప్రాంతం) లక్ష్యంగా వచ్చిన డ్రోన్‌ను సౌదీ దళాలు కూల్చివేసాయి. అలాగే తూర్పు ప్రాంతంలోని షైబా చమురు క్షేత్రాన్ని లక్ష్యంగా చేసుకున్న మరికొన్ని డ్రోన్లను కూడా కూల్చివేసినట్లు సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

### యుద్ధం వల్ల అమెరికాకు భారీగా ఖర్చు..

## తొలి 6 రోజుల్లోనే లక్ష కోట్లు

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు అగ్రరాజ్యం అమెరికాకు చమటలు పట్టిస్తున్నాయి. గత 12 రోజులుగా ఇరాన్‌పై చేస్తున్న దాడులకు అమెరికా మంచినీళ్లలా డబ్బు ఖర్చు చేస్తోంది. యుద్ధం మొదలైన మొదటి ఆరు రోజుల్లోనే డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం ఏకంగా 11.3 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. భారత కరెన్సీలో ఇది దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైమాటే. సెనేటర్లతో జరిగిన అంతర్గత సమావేశంలో రక్షణ శాఖ అధికారులు ఈ గణాంకాలను బయటపెట్టారు. గత నెల 28న యుద్ధం మొదలైన తొలి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధ సామగ్రిని అమెరికా ప్రయోగించింది. అయితే, క్షేత్రస్థాయిలో వాస్తవ ఖర్చు ఈ అంచనాల కంటే చాలా ఎక్కువగా ఉండొచ్చని సెనేటర్ క్రిస్ కూన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం సుదీర్ఘంగా కొనసాగే సూచనలు కనిపిస్తుండటంతో అదనపు నిధుల కోసం ట్రంప్ సర్కార్ వేట మొదలుపెట్టింది. త్వరలోనే మరో 50 బిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతూ వైట్‌హౌస్ కాంగ్రెస్‌కు ప్రతిపాదనలు పంపనుంది. ఇప్పటికే అమెరికా రక్షణ శాఖ నిల్వలు నిండుకుంటున్నాయని, ప్రస్తుత యుద్ధం సైనిక శక్తిని మరింత కుంగదీస్తుందని కాంగ్రెస్ సభ్యులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, దేశంలో ఇంధన సంక్షోభం తలెత్తకుండా చమురు నిల్వలను విడుదల చేసేందుకు కూడా అమెరికా సన్నాహాలు చేస్తోంది.

### అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం ఆగాలంటే..

### ఇరాన్ మూడు షరతులు!

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా, ఇజ్రాయెల్‌తో జరుగుతున్న ఘర్షణకు ముగింపు పలకడానికి ఇరాన్ మూడు కీలక షరతులను ముందుకు తెచ్చింది. ఒకవైపు శాంతి కోసం ప్రతిపాదనలు చేస్తూనే, మరోవైపు తమపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ఆ దేశ సైన్యం హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఈ షరతులను ప్రకటించారు. రష్యా, పాకిస్థాన్ దేశాధినేతలతో మాట్లాడిన తర్వాత ఆయన ఈ పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్, అమెరికా ప్రారంభించిన ఈ యుద్ధాన్ని ముగించాలంటే ఇరాన్ చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో తమ దేశంపై మళ్లీ దాడులు జరగకుండా కఠినమైన అంతర్జాతీయ హామీలు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడు షరతులకు అంగీకరిస్తేనే శాంతి సాధ్యమని ఆయన తేల్చిచెప్పారు. ఇరాన్ అధ్యక్షుడు శాంతి కోసం షరతులు విధిస్తున్న తరుణంలోనే ఆ దేశ సైన్యం నుంచి తీవ్ర హెచ్చరికలు వెలువడ్డాయి. ఇరాన్ సాయుధ దళాల ప్రతినిధి అబోల్ఫజల్ షెకార్చి ప్రభుత్వ టీవీ ఛానెల్‌తో మాట్లాడుతూ అమెరికాకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ అమెరికా తమ దేశంలోని పోర్టులపై దాడి చేస్తే, పర్షియన్ గల్ఫ్‌లోని ఏ ఒక్క పోర్టు, ఆర్థిక కేంద్రం, లేదా ఇతర ప్రాంతం సురక్షితంగా ఉండదని హెచ్చరించారు. "మా ఓడరేవులపై దాడులు జరిగితే, ఈ రీజియన్‌లోని అన్ని పోర్టులు, రేవులు మా చట్టబద్ధమైన లక్ష్యాలుగా మారతాయి" అని ఆయన పేర్కొన్నారు. అంతేగాక తమ పోర్టులపై దాడి జరిగితే ఇప్పటివరకు చేసిన దానికంటే చాలా భారీ స్థాయిలో సైనిక చర్య చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రాంతంలోని దేశాలు తమ భూభాగాల నుంచి అమెరికన్లను తరిమికొట్టాలని కూడా షెకార్చి పిలుపునిచ్చారు. ఒకవైపు ఇరాన్ రాజకీయ నాయకత్వం శాంతి కోసం షరతులు పెడుతూనే, మరోవైపు సైనిక నాయకత్వం తీవ్రమైన పరిణామాల గురించి హెచ్చరించడం పశ్చిమాసియాలో నెలకొన్న సంక్లిష్ట, ఉద్రిక్త పరిస్థితికి అద్దం పడుతోంది.

## వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజలు సొత్తు

అమరావతి: 2021 మార్చి 12న ఆవిర్భవించిన వైసీపీ... 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు మిన్నంటాయి. జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పార్టీ అధినేత జగన్ వైసీపీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. పార్టీ భవిష్యత్తుపై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. నల్లకాల్వలో ఇచ్చిన మాట కోసమే ఈ పార్టీ పుట్టిందని జగన్ గుర్తుచేశారు. తాను ఇచ్చిన ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశను, దిశను మార్చివేసిందని ఆయన అన్నారు. 2011 మార్చి 12న పార్టీ ఆవిర్భవించిందని... వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజల సొత్తు అని, మొదటి నుంచి తాను కేవలం ప్రజలను, దేవుడిని మాత్రమే నమ్ముకున్నానని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు వైసీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. వైసీపీ అభిమాని కాలర్ ఎగరేసేలా పార్టీ భవిష్యత్తు ఉంటుందని ఆయన కార్యకర్తల్లో ధైర్యం నింపారు. తనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రతి గుండెకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ వైఎసీపీ శ్రేణులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాయి. 2011లో స్థాపించబడిన ఈ పార్టీ, 2019లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు, ఎక్స్ వేదికగా కూడా ఆయన భావోద్వేగపూరితమైన పోస్ట్ పెట్టారు. "నా ధైర్యం మీరే.. నా బలం మీరే. నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తున్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదు. ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు.

## కల్వకుంట్ల కవిత ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు

హైదరాబాద్: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నివాసానికి ఈరోజు సీబీఐ అధికారులు వచ్చారు. మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వెళ్లిన సీబీఐ అధికారులు, ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరు కావాలని కోరుతూ ఆమెకు సమన్లు అందజేశారు. ఫిబ్రవరి 27న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో కవితతో పాటు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా 23 మందిని డిశ్చార్జ్ చేస్తూ సంచలన తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. సీబీఐ మోపిన అభియోగాలు నిరాధారమని కోర్టు అప్పట్లో పేర్కొంది. ట్రయల్ కోర్టు ఇచ్చిన డిశ్చార్జ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు... ట్రయల్ కోర్టులో ఈడీ కేసు విచారణను వాయిదా వేయాలని ఆదేశించడంతో పాటు, ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే సీబీఐ అధికారులు కవితకు సమన్లు అందించారు. ఈ అంశంపై కవిత ఎక్స్ వేదికగా స్పందిస్తూ... "ఈరోజు మధ్యాహ్నం సీబీఐ అధికారులు నాకు నోటీసులు అందజేశారు. దీనిపై నా లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నాను. చట్టంపై నాకు నమ్మకం ఉంది. విచారణకు సంపూర్ణంగా సహకరిస్తాను" అని పేర్కొన్నారు.

## తెలంగాణ డీజీపీ రేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ (డీజీపీ) ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఢిల్లీలో జరిగిన యూపీఎస్సీ ఉన్నత స్థాయి కమిటీ భేటీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులతో కూడిన ప్యానల్‌ను ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు.

### యూపీఎస్సీ సిఫార్సు చేసిన ముగ్గురు అధికారులు:

సీవీ ఆనంద్ (1992 బ్యాచ్): ప్రస్తుతం హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న ఆయన, సీనియారిటీలో అందరికంటే ముందున్నారు. మే 2028 వరకు ఆయనకు సర్వీస్ కాలం ఉంది. వినాయక్ ప్రభాకర్ ఆప్టే (1994 బ్యాచ్): ప్రస్తుతం సెంట్రల్ డిప్యుటేషన్‌లో ఐబీ జాయింట్ డైరెక్టర్‌గా విధుల్లో ఉన్నారు. డాక్టర్ సౌమ్య మిశ్రా (1994 బ్యాచ్): ప్రస్తుతం హోమ్ గార్డ్స్ అండ్ ట్రైనింగ్ విభాగంలో డీజీగా సేవలు అందిస్తున్నారు. సీనియారిటీ, రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం పరంగా సీవీ ఆనంద్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. వినాయక్ ప్రభాకర్ ఆప్టే ఎక్కువ కాలం కేంద్ర సర్వీసుల్లో ఉండటం, రాష్ట్ర ప్రభుత్వం కూడా సీనియారిటీకి ప్రాధాన్యత ఇస్తుండటంతో ఆనంద్‌కే డీజీపీ పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటే సౌమ్య మిశ్రా పేరు కూడా పరిశీలనలోకి వచ్చే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ముగ్గురిలో ఒకరిని ఎంపిక చేస్తూ మరో రెండు మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. కాగా, ప్రస్తుత డీజీపీ బి. శివధర్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్నారు.

## పర్యాటకానికి పారిశ్రామిక హోదా..

## అమరావతిలో క్రియేటివ్ సిటీ

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి ప్రణాళికలకు అటవీ శాఖ అధికారులు సహకరించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, వారి తీరు మారాలని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

పర్యాటకానికి పెద్దపీట.. అమరావతిలో క్రియేటివ్ సిటీ

ఏపీలో పర్యాటక రంగానికి అపార అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల హోటల్ గదులను సిద్ధం చేయాలని, హోమ్ స్టేలను ప్రోత్సహించాలని లక్ష్యంగా నిర్దేశించారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్టు ఈ సందర్భంగా ప్రకటించారు. పాపికొండలు, సూర్యలంకను మరో గోవాలా, గండికోటను భారత్‌కే గ్రాండ్ కాన్యన్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. తిమ్మమ్మ మర్రిమాను, కంభం చెరువు వంటి చారిత్రక ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి పర్యాటకులను ఆకర్షించాలని సూచించారు. కంటెంట్ క్రియేషన్‌ను ప్రోత్సహించేందుకు అమరావతిలో ఒక 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేస్తామని, ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్దపీట వేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

అటవీ శాఖపై తీవ్ర అసంతృప్తి

అభివృద్ధి పనులకు అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. "పోలీస్ డిపార్ట్‌మెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా మారింది కానీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ మారలేదు. నాలుగోసారి సీఎంగా చేస్తున్నా, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి అటవీ శాఖపై ఫిర్యాదులు వస్తున్నాయి" అని అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీశైలంలో భక్తులను అడ్డుకోవడం, బద్వేలులో ప్రాజెక్టులకు ఆటంకాలు కల్పించడం వంటి సంఘటనలను ప్రస్తావించారు. అటవీ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ల కిందే పనిచేయాలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, నిబంధనలకు లోబడి పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అడ్డుపడవద్దని స్పష్టం చేశారు.

మౌలిక వసతులు, పరిశ్రమలే లక్ష్యం

రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సూచించారు. హిందూపురం వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని వెల్లడించారు. స్టార్టప్‌లు, యువతలోని వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను మరింత క్రియాశీలం చేయాలన్నారు. జిల్లాల్లో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, తలసరి ఆదాయం పెంపుపై కలెక్టర్లు దృష్టి సారించాలని, వారి పనితీరును సమీక్షిస్తామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును సులభతరం చేసేందుకు, 5 ఎకరాల వరకు ఏపీఐఐసీ భూ కేటాయింపుల అధికారాన్ని కలెక్టర్లకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఇది ప్రారంభం మాత్రమే...

## గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది

మొదటి పేజి తరువాయి

ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు. పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి లభించలేదని తెలిపారు. "సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు. ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది" అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు" అని స్పష్టం చేశారు. ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. "మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు. తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.

## వడగాలులుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు

మొదటి పేజి తరువాయి

వేసవి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎండలో పనిచేసే ఉపాధి హామీ కూలీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టెలను నిరంతరం నీటితో నింపాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలవుతున్న పశు బీమా పథకాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు. వైద్యారోగ్య రంగంపైనా సీఎం పలు కీలక సూచనలు చేశారు. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో వైద్య పరీక్షలు చేసే వ్యవస్థలను అందుబాటులోకి తేవడాన్ని అభినందించారు. తక్కువ ఖర్చుతో, సులభంగా తరలించగలిగే వైద్య పరికరాలను తయారు చేయాలని సూచించారు. మారుమూల ప్రాంతాలకు సైతం 108 అంబులెన్సులు వేగంగా చేరుకునేలా రూట్ ఆప్టిమైజేషన్ చేయాలని ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ హబ్ (ఆర్టీఐహెచ్) ద్వారా మరిన్ని ఆవిష్కరణలు చేసి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## ఇఫ్తార్ విందులు సరే...

## రంజాన్ తోఫా ఏది?

మొదటి పేజి తరువాయి

అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వానికి, 12 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి అవసరమైన రూ.65 కోట్లు బరువయ్యాయా?" అని విమర్శించారు. గతంలో తోఫా ఇవ్వనందుకు జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పారని, ఇప్పుడు మీకు ఎలా చెప్పాలో ఆలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చెబుతున్న మైనారిటీ సంక్షేమం అంతా బూటకమని షర్మిల ఆరోపించారు. "చంద్రబాబు ప్రధాని మోదీకి వణుకుతున్నారు. బీజేపీకి, ఆర్ఎస్ఎస్ భావజాలానికి ముఖ్యమంత్రి గులాంగిరీ చేస్తున్నారు. మైనారిటీలకు నిధులిస్తే తమ సంక్షేమం ఎక్కడ ఆగిపోతుందోనని భయపడుతున్నారు" అని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మైనారిటీల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా నిలదీస్తాం

మొదటి పేజి తరువాయి

వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యలను సభ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకెళ్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి, కార్మికులకు అన్యాయం చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకవైపు ప్రభుత్వంలో విలీనం చేసి సంస్థను కాపాడుకోవాలని కార్మికులు పోరాడుతుంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాలుష్య నియంత్రణ పేరుతో ఎలక్ట్రిక్ బస్సుల తయారీని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, వారికే సబ్సిడీలు ఇస్తూ ఆర్టీసీని నిర్వీర్యం చేస్తున్నారు. జీరో టికెట్ అమలు కోసం ప్రతినెలా రూ.350 కోట్లు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు అరకొర నిధులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయం. గత రెండేళ్లుగా ఈ పథకానికి సంబంధించి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని ఆర్టీసీపైనే మోపడం వల్ల సంస్థ ఆర్థికంగా కుదేలవుతోంది. సంస్థ ఉద్యోగులకు ఇప్పటికీ రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయి. 2025 పీఆర్సీ సైతం అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికీ... ఇప్పటివరకు ఈ ప్రభుత్వం 'అపాయింటెడ్ డే' ప్రకటించకపోవడం దుర్మార్గం. కార్మికులకు దక్కాల్సిన పదోన్నతులు, ఉద్యోగ భద్రత, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు వంటి హక్కులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రభుత్వం ఆర్టీసీపై సవతి తల్లి ప్రేమను చూపించకుండా.. తక్షణమే రూ.2,804 కోట్ల బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. కార్మికుల సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పక్షాన బలంగా వినిపిస్తాం. ప్రభుత్వం మెడలు వంచైనా పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేలా పోరాడుతాం" అని హరీశ్‌రావు అన్నారు

## జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి: కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం కేవలం సంబంధిత శాఖల పనే కాదని, ఇకపై జిల్లా కలెక్టర్లు కూడా పూర్తి బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడిదారులను గుర్తించి, ఒప్పించి, వారికి అన్ని విధాలా సహకరించేందుకు 'కమిట్‌మెంట్, కన్విన్స్, కో-ఆపరేట్' అనే 3సీ ఫార్ములాను ఆయన నిర్దేశించారు. పెట్టుబడుల విషయంలో కలెక్టర్ల పనితీరును అంచనా వేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఆధారంగా ర్యాంకులు ఇస్తామని ప్రకటించారు. అమరావతిలో జరిగిన 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెండో రోజు పెట్టుబడులు, పర్యాటక రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "పెట్టుబడులు వస్తేనే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రజల తలసరి ఆదాయం వృద్ధి చెందుతుంది. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు వేగంగా కార్యరూపం దాల్చేలా చూడాలి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ప్రత్యేక ఆర్థిక రీజియన్లుగా అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ప్రత్యేక అధికారులకు అప్పగించాం. ప్రాజెక్టులకు అనుమతులు, భూ కేటాయింపులు యుద్ధ ప్రాతిపదికన జరగాలి" అని ఆదేశించారు. ఓర్వకల్లు, కొప్పర్తి వంటి ప్రాంతాలను ప్రధాన పారిశ్రామిక హబ్‌లుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదని, అమర్ రాజా వంటి సంస్థలను కూడా వేధించి పంపించారని చంద్రబాబు విమర్శించారు. "గతంలో మేం హైదరాబాద్‌ను మోస్ట్ లివబుల్ సిటీగా, పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాం. ఇప్పుడు అదే తరహా ఎకో సిస్టమ్‌ను రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్నాం" అని వివరించారు.

## 'గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోండి'

హైదరబాద్: గ్యాస్ కొరత కారణంగా తెలంగాణ వ్యాప్తంగా 90 శాతం హోటళ్లు మూతపడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏర్పడిన గ్యాస్ కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా గ్యాస్ బ్లాక్ మార్కెట్ కారణంగానే ఈ పరిస్థితి వచ్చినట్లు కనబడుతోందని, ఈ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కేటీఆర్. ఈ మేరకు సిలిండర్ల తీవ్ర కొరతను పరిష్కరించడానికి వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి హర్దీప్ సింగ్ పూరికి లేఖ రాశారు. ఎల్పీజీ సిలిండర్ లభ్యతపై పారదర్శక సమాచారాన్ని అందించడానికి రియల్-టైమ్ పబ్లిక్ డాష్‌బోర్డ్‌ను రూపొందించాలని ఆయన సిఫార్సు చేశారు చిన్న వ్యాపారాలపై అదనపు ఆర్థిక భారాన్ని నివారించడానికి వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లపై తాత్కాలిక ధరను నిర్ణయించి దానిని అమలు చేయాలన్నారు.

## తెలంగాణలో ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్: తెలంగాణలో మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు ఉంటాయి. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ పాఠశాలలన్నింటికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. మధ్యాహ్న భోజనం సరిగ్గా మధ్యాహ్నం 12.30 గంటలకు పెడతారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో ఆ క్లాసుల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న స్కూళ్లు.. పరీక్షలు జరిగే రోజుల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయి. పరీక్షలు లేని రోజుల్లో పరీక్షా ఆ స్కూళ్లు కూడా యథావిధిగా ఉదయం 8 గంటల నుంచి 12.30 గంటల వరకు పనిచేయాలి. ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారులకు (ఐజూం) డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆదేశాలు జారీ చేశారు.

## నా ధైర్యం మీరే .. నా బలం మీరే : వైఎస్ జగన్

తాడేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'నా ధైర్యం మీరేడనా బలం మీరేడనాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తున్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదుడఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు.' అని పేర్కొన్నారు. మన పార్టీ ఆవిర్భవించి ఈరోజుకు 15 ఏళ్లు పూర్తి. 2011, మార్చి 12న పుట్టిన మన పార్టీ, ఈరోజుకి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఇంకా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది దేశంలోనే ఒక మార్క్‌గా నిల్చింది. రాష్ట్రంలోనే కాదు, దేశ రాజకీయాల్లోనే ప్రబలంగా మన పార్టీ కనిపిస్తోంది. 15 సంవత్సరాల క్రితం ఈ పార్టీ ఎలాంటి పరిస్థితుల్లో పుట్టింది అనేది మనం ఒకసారి జ్ఞప్తి చేసుకుంటే.. ఆరోజు నల్లకాలువలో ఇచ్చిన ఒక మాట, మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన, ఎదుగుదలకు కారణమైంది. ఆ ఒక్క మాట నా కుటుంబ పరిస్థితులు మార్చింది. రాష్ట్రంలో దశ, దిశ మార్చింది. ఆ ఒక్క మాట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంకురార్పణకు శ్రీకారం చుట్టింది. విలువలతో కూడిన రాజకీయాలు మర్చిపోయి ఉన్న పరిస్థితుల మధ్య.. విలువలు, విశ్వసనీయత అన్న పదాలకు అర్థం చెబుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టుక, ఆ తర్వాత ఎదుగుదల కొనసాగింది. ఈరోజు నేను ఒకటే చెబుతున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది ఒక్క జగన్‌ది మాత్రమే కాదు. కొన్ని కోట్ల మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులది. వైఎస్సార్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న నా కుటుంబ సభ్యులది అని నేను గర్వంగా చెబుతున్నాను.

## చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే చాలా ఇష్టం

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. 'ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను నిర్వహించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని...నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కార్యాలయం కూడా ఈ మహానగరం నుంచి కొనసాగించాలి' అని సీఎం అభిలషించారు. దేశంలో ముంబై తర్వాత హైదరాబాద్‌లో రెండో అతిపెద్ద నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను ముఖ్యమంత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఐలైన్ స్టూడియో ప్రారంభంతో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల్లో హైదరాబాద్ విప్లవాత్మకమైన మార్పులకు ఈ స్టూడియో వేదిక కానుంది అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చేసింది

'ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ తరుణం వచ్చేసింది. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో సరిపడా పరిమాణంలో నెట్‌ఫ్లిక్స్ విస్తరణ కోసం స్థలం కేటాయిస్తాం. అవసరమైతే నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కార్యాలయాన్ని హైదరాబాద్‌కు రిలొకేట్ చేయాలి'అని సీఎం రేవంత్ రెడ్డి రిక్వస్ట్ చేశారు. 'ఒకప్పుడు బ్లాక్ అండ్ వైట్ నుంచి టెక్నోకలర్, అక్కడి నుంచి ఈస్ట్‌మన్ కలర్, తర్వాత 70 ఎంఎం, డాల్బీ, అక్కడి నుంచి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందింది. ఈ ప్రాంతం టాలీవుడ్, బాలీవుడ్ కాకుండా హాలీవుడ్ కూడా రావాలని మొదటి నుంచి బలంగా కాంక్షిస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి తన మనసులో మాట బయటపెట్టారు.

నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ రెండూ గేట్‌వేలు

'ఫార్చ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్‌లో ఏర్పాటు కావాలన్నది మా ఆకాంక్ష. 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. మీ పెట్టుబడులకు అన్ని విధాలుగా రక్షణ ఉంటుంది'అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. 'నెట్‌ఫ్లిక్స్ ప్రపంచానికి వినోదం అందించాలని చూస్తోంది. మేం ప్రపంచాన్ని సుసంపన్నం చేయాలని చూస్తున్నాం. మీకూ మాకు మధ్యన సారూప్యత ఉంది. నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ ప్రపంచంలోని అన్ని సంస్కృతులను ప్రజలను ఆహ్వానిస్తుంది. నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ రెండూ గేట్‌వేలుగా పనిచేయడానికి దోహదపడుతాయి'అన సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

### ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా నెట్‌ఫ్లిక్స్

'ప్రపంచవ్యాప్తంగా వీక్షకుల కోసం ట్యాలెంట్, కంటెంట్‌ను నెట్‌ఫ్లిక్స్ అందిపుచ్చుకుంటే, హైదరాబాద్ అవకాశాలు, ప్రపంచ నైపుణ్యతను కలిగి ఉంది. మనం వారధి లాంటివాళ్లం. మార్పును ఆశించే వాళ్లం'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'డీవీడీలను అద్దెకు సమకూర్చే స్థాయి నుంచి ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా నెట్‌ఫ్లిక్స్ ఎదిగింది. ఫుడ్, ట్రావెల్, వారసత్వం, సంస్కృతి విషయాల్లో ప్రజలు నెట్‌ఫ్లిక్స్‌ను, హైదరాబాద్‌ను ప్రేమిస్తారు. ప్రపంచ వీక్షకులకు తెలంగాణను విశ్వవ్యాప్తం చేయడంలో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ ఫెసిలిటీ ఎంతో ఉపయోగపడుతుంది'అని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 'నెట్‌ఫ్లిక్స్ ఈ మధ్య కాలంలో స్పోర్ట్స్‌పై దృష్టిని సారించింది. స్పోర్ట్స్‌లో ఈ సంస్థ అతిపెద్ద బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ కాబోతుంది'అని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

నెట్‌ఫ్లిక్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తాం

'తెలంగాణ ప్రభుత్వం కూడా అన్ని స్థాయిల్లో ట్యాలెంట్‌ను గుర్తించాలన్న లక్ష్యంతో క్రీడల పట్ల, క్రీడాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. మీకూ మాకూ ఎంతో సారూప్యత కలిగిన నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ - హైదరాబాద్ రెండూ కలిసి మంచి విజయాలను సాధించాలి'అని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. 'నెట్‌ఫ్లిక్స్‌కు తెలంగాణ స్వాగతం పలుకుతోంది. ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తాం. భారత్, తెలంగాణ భవిష్యత్తులో ప్రపంచస్థాయి వినోదాన్ని అందిస్తాయనడానికి ఈ కార్యక్రమమే ఒక నిదర్శనం. మనం కలిసి భవిష్యత్తుపై బలమైన ముద్ర వేద్దాం' అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐలైన్ స్టూడియో సీఈఓ జెఫ్ షపిరో, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, సినీ నటుడు, నిర్మాత రాణా దగ్గుబాటి, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతో పాటు నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

## షి టీమ్ పోలీసులు




నారాయణపేట మార్చి 12లోకల్ గైడ్:విద్యార్థినులు అప్రమత్తం గా ఉండాలని షి టీం పోలీసు లుసూచించారు.గురువారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు షి టీమ్ పోలీసులు నారాయణపేట జిల్లా కేంద్రంలోని గర్ల్స్ జూని యర్ కాలేజీలో విద్యార్థిను లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెల్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే అనర్థాలు, మహిళల భద్రత, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు చెన్నప్ప, బాలరాజు మాట్లాడుతూ విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవా లని సూచించారు. సెల్ ఫోన్‌ను అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించాలి గానీ అధికంగా వినియోగిం చడం వల్ల చదువుపై దుష్ప్ర భావం పడటంతో పాటు మానసిక సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు.మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా షి టీమ్‌లను ఏర్పాటు చేసిందని తెలిపా రు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే షి టీమ్ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి వేధింపులు చట్టపరంగా శిక్షార్హమైన నేరాలు అని తెలిపారు. విద్యార్థినులు ఇలాంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకుం డా వెంటనే షి టీమ్ పోలీసు లకు 8712670398 కి లేదా డయల్ 100 కి తెలియజే యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, తల్లి తండ్రులు, షి టీమ్ పోలీసులు కవిత జ్యోతి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు సిసి రోడ్డు పనులను ప్రారంభించిన

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.





మిర్యాలగూడ మార్చి 12 (లోకల్ గైడ్ తెలంగాణ) మిర్యాలగూడ మండలం దుబ్బ తండా గ్రామపంచాయతీ మరియు కుంటకింది తండా గ్రామాలలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళు మరియు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళు లబ్దిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద ప్రజల సొంత కలలను నెరవేరుస్తునందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధి దారులు ప్రజా ప్రభుత్వం పై చూపిస్తున్న ఆదరణకు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా గర్వ పడుతున్నాను అని అన్నారు..ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుంచి నేటి వరకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక పథకాలు పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజా పాలన అందిస్తుంది అని అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నూతన మున్సిపల్ చైర్మన్ ను శాలువతో సత్కరించిన వార్డు సభ్యులు



మిర్యాలగూడ మార్చి 12( లోకల్ గైడ్ తెలంగాణ ) 45.వ వార్డ్ షాబునగర్ లో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక మున్సిపల్ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు ని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ కుటుంబం వార్డ్ సభ్యులతో శాలువాతో చిరు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 45.వ వార్డ్ కౌన్సిలర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, సామాజిక వేత్త పోలాయాదయ్య,ఆవుదారపు మురళి ముదిరాజ్,ఉబ్బపల్లి కాశయ్య, , బంటు విజయలక్ష్మి -వెంకటేశ్వర్లు ముదిరాజ్, నక్క పద్మ, ఖాజా,పోలా హైమావతి,దోనేటి ఆశోక్,కోలా రాంబాబు ముదిరాజ్, బంటు హన్మంత్,బంటు మేఘన తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాల ప్రత్యేక శిబిరం. మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ.




మిర్యాలగూడ మార్చి 12 ( లోకల్ గైడ్,తెలంగాణ ) కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడెం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ఆరవ రోజు మిర్యాలగూడ మండలం గూడూరు మరియు కృష్ణాపురం గ్రామాలలో మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఉత్పన్నమయ్యే దుష్ప్రభావాల గూర్చి ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు ఏ విధంగా దూరంగా ఉండాలో తెలియచెప్తు అదేవిధంగా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి , నాగరాజు, డాక్టర్ రవీందర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, శ్రీను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీనివాసరావు, డాక్టర్. స్వప్న ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

# మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలి....



కూసుమంచి, మార్చి-12:లోకల్ గైడ్ :మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన మస్జిద్ కమిటీలకు రంజాన్ గిఫ్ట్ పాకెట్స్, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మైనారిటీ సోదరులు ఒక్కపొద్దులు రోజా ఉంటూ అల్లాను ప్రార్థిస్తూ, సర్వ మత ప్రజలందరూ చల్లగా ఉండాలని ప్రార్థనలు చేస్తూ, పవిత్రమైన మనస్సు చాటుతున్నందుకు అభినందనలు తెలిపారు. అల్లా మైనార్టీ సోదరుల కోరిక తీర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవానికి అండదండలుగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గ పరిధిలో సుమారు 200 కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మైనారిటీ సోదరీమణులు కుట్టు మిషన్లతో వారి నైపుణ్యాన్ని ఉపయోగించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళలు కూడా సంపాదించడం ప్రారంభించిన తర్వాత కుటుంబాలు మరింత ఆర్థికంగా స్థిరపడతాయని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ నెలలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పాలేరు నియోజకవర్గానికి చెందిన 163 మంది ముస్లిం మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లను, కూసుమంచి మండల మస్జిద్ కమిటీలకి 350 రంజాన్ గిఫ్ట్ పాకెట్స్ లను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై బాలికలకు వ్యాసరచన పోటీ.



మిర్యాలగూడ మార్చి 12 (లోకల్ గైడ్ తెలంగాణ)ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని బండమీదిగూడెం సెక్టార్ లో గల జడ్పీహెచ్ఎస్ ఉట్లపల్లిమిర్యాలగూడ నందు సిడిపిఓ రేఖల మమత మేడం ఆదేశాల మేరకు గురువారం బేటీ బచావో బేటి పడావోలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బాల్యవివాహాల పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు .పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులను సర్పంచ్ కొనకంచి శేఖర్రావు, ఉప సర్పంచ్ మాతంగి రవి అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ వి.హేమదేవి మాట్లాడుతూ ఆడపిల్లల కు 18 సంవత్సరాల వయసు నిండకుండా మగపిల్లలకు21 సంవత్సరాలు నిండకుండా చేసే వివాహం బాల్యవివాహం అని అనేక కారణాల వలన ఈ బాల్యవివాహాలు చేస్తున్నారు తల్లిదండ్రుల కు పిల్లల పైఅభద్రతా భావం, వరకట్నం కారణంగా కట్నం తీసుకొనకుండా పెళ్ళిచేసుకునే మంచి పెళ్ళి సంబంధం వచ్చింది అని ఈ విధమైనకారణాల వలన పెళ్ళిళ్ల చేయుటకు సిద్ధపడుతున్నారు.బాల్యవివాహాల వలన అనేక నష్టాలు ఉన్నాయి భవిష్యత్తు లో బాలికల ఆరోగ్యాని తీవ్రంగా దెబ్బతీస్తాయి.చిన్నవయసులోనే గర్భాధారణ, మాతృ శిశుమరణాలకు దారితీస్తుంది,ఆరోగ్యసమస్యలు మానసిక ఒత్తిడి కుటుంబహింసకు దారితీస్తుంది కనుక బాల్యవివాహ నిరోధ చట్టం 2006 ను సమాజం లోకి తీసుకువెళ్లాలని అయితే బాలికలు చక్కగా చదువులో మంచి ప్రతిభను కనబరచాలని తల్లితండ్రులలో తమ పిల్లలపై అభద్రత భావం తగ్గించేలా ఆడపిల్లలు ఉండాలని అయితే ఈమధ్యకాలంలో మొబైల్ లో అనేకరకాల యాప్స్ లలో మరియు ఇతర లింక్స్ లలోఫ్రెండ్స్ రిక్వెస్ట్ పేరిట ఎన్నో మోసాలకు గురి అవుతున్నవి దీనికి కారణం తెలిసి తెలియని వయస్సులో అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలను నమ్మి లొంగిపోవడం జరుగుతుంది. ఇలాంటి క్రైమ్స్ కుఆడపిల్లలు దూరంగ ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకుండా 100 కు కాల్ చేసి అక్కడి సమాచారాన్ని పోలీస్ వారికి చేరావేయాలని ఆలాగే బాల్యవివాహలను అరికట్టాలని ,ఆడపిల్లలకు 18సంవత్సరాలు , మగపిల్లలకు 21 వ సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యేంత వరకు వివాహలు చేయరాదనీ తెలిపారు.

**అలా చేసిన వివాహలను బాల్య వివాహాలు అంటారు.**

అలాంటి బాల్యవివాహాలకు పాల్పడిన వారికీ చట్ట పరమైన శిక్ష లకు అర్హులు అవుతారని ఆడపిల్లల్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత, అలాగే ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది. ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయి.

ఆడపిల్లలు వద్దు అనుకున్న వాళ్ల ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయగలరు అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదు అని తెలియజేయడం జరిగింది. టోల్ ఫ్రీ నెంబర్లు 1098 , 100 లకు కాల్ చేసి తెలియపరచాలని సురక్షితమైన స్పర్శ& అసురక్షితమైన స్పర్శ ను గురించి ఆడపిల్లల చదువు గురించి, ఆడపిల్లల భద్రత గురించి, అక్రమ దత్తత గురించి ,పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలి అని, బాల్య వివాహాలు చేసుకోకూడదు అని , అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వి. హేమదేవి జడ్.పి.హెచ్.ఎస్ ఉట్లపల్లి హెడ్ మాస్టర్ రామావత్ మంగ్యానాయక్ ,మేకల సందీప్ కుమార్ టీచర్స్ దీరవత్ శ్రీరామ్,స్కూల్ స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ఉమామహేశ్వరి,నాగమ్మ , అంగన్వాడి హెల్పర్ రాధిక స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టిసి బస్ స్టాప్ మంజూరు అయింది.. 20వార్డ్ కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు

## వైరా ఎమ్మెల్యే కు చైర్మన్

### కాపా చంద్రకళ మురళీకృష్ణశ్యాంబాబువరలక్ష్మికృతజ్ఞతలు



ఖమ్మం వైరా మార్చి 12 :లోకల్ గైడ్ :గత సంవత్సర కాలంగా ఎదురు చూస్తున్నా ఆర్ టిసి బస్ స్టాప్ మంజూరు అయింది, వార్డ్ కౌన్సిలర్ ఉండు వరలక్ష్మి, శ్యాంబాబు సమస్యను వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకొని వెళ్లడంతో, ఆర్టీసీ అధికారులతో మాట్లాడి, శాంతినగర్ లో బస్ స్టాప్ ఏర్పాటు చేశారు, ఖమ్మం నుండి వైరా వచ్చే బస్సులు, వైరా నుండి ఖమ్మం వైపు వెళ్లే బస్సు, ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ సర్వీస్ లు శాంతినగర్లో ఆగనున్నాయి, శాంతినగర్కు బస్ స్టాప్ ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ కు వైరా మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కుశ్యాంబాబు, వరలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య ప్రదాయిని, 20వ వార్డు కౌన్సిలర్ ఉండు వరలక్ష్మి, వైరా 20వ వార్డులో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోభాగంగా,గురువారం బోర్లు మరమ్మత్తు చేయించారు, మురికి కాలువలను శుభ్రం చేసి, తాగునీటి సరఫరా ట్యాంకులలో క్లోరినేషన్ చేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు

## తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖబి ఒంటిపూట బడులపై ఆదేశాలు




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి12(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మార్చి 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సమయ పట్టిక ప్రకారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. అనంతరం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తారు. అయితే పదో తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. అలాంటి పాఠశాలల్లో మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.వేసవి సెలవులు ఏప్రిల్ 24 నుండి ప్రారంభమవుతాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠశాలలు జూన్ 12న తిరిగి ప్రారంభమవుతాయని పేర్కొంది.ఇక రంజాన్ సందర్భంగా కూడా పాఠశాల సమయాల్లో మార్పులు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ మరియు ఎయిడెడ్ ఉర్దూ మీడియం పాఠశాలల్లో ప్రత్యేక టైమ్‌టేబుల్ అమలు చేయాలని ఆదేశించారు. ఆ పాఠశాలల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. అవసరమైతే వారానికి ఒక రోజు అదనంగా తరగతులు నిర్వహించవచ్చని కూడా విద్యాశాఖ సూచించింది. విద్యార్థుల ఆరోగ్యం, పరీక్షల నిర్వహణ, మతపరమైన సందర్భాలను సమన్వయం చేస్తూ ఈ మార్పులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మార్చి 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త సమయ పట్టిక ప్రకారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. అనంతరం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తారు. అయితే పదో తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. అలాంటి పాఠశాలల్లో మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# త్రివేణి విద్యార్థికి ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ లో జిల్లాస్థాయి ర్యాంకు



(ఖమ్మం లోకల్ గైడ్)స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం శాఖ వారు నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో స్థానిక త్రివేణి పాఠశాలకు చెందిన సిహెచ్ సాయి దీక్షిత్ నాలుగవ ర్యాంకు సాధించడం జరిగింది. దీనికి సంబంధించి విద్యార్థికి స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన కార్యక్రమంలో మెమెంటో బహుకరించి అభినందించారు. విద్యార్థి సాధించిన ర్యాంక్ పట్ల పాఠశాల డైరెక్టర్ వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సాయి దీక్షిత్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇన్చార్జ్ చార్లెస్ , ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, పదవ తరగతి ఇంచార్జ్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక శిక్షణా కార్యక్రమం లో

## -కారేపల్లి మండల సర్పంచ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 12 : కారేపల్లి మండలం నుండి నూతనంగా ప్రజలచే ఎన్నుకోబడిన గ్రామ పాలకులకు (సర్పంచ్ ) పంచాయతీ లా అభివృద్ధి, పారిశుధ్య, త్రాగునీరు,రోడ్ రిపేర్, డ్రైనేజీ క్లీనింగ్ వంటి తదితర కార్యక్రమలను 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ లో భాగంగా ఏవిధంగా పనులను ముమ్మరం చేసుకోవాలో అన్న కాన్సెప్ట్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఖమ్మం లోనీ భక్త రామదాసు కాలక్షేత్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీ హరి , జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఈ కార్యక్రమానికి హాజరై పలు సలహాలు సూచనలు అందించడం జరిగింది. కారేపల్లి సర్పంచ్ లు మండల అధికారులు హాజరై గ్రామ పంచాయతీ నిధులను ఏలా ఉపయోగించుకోవాలి, ఎటువంటి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు నడవలో నేర్చుకోవడం జరిగింది.కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, పంచాయతీ రాజ్ డిప్యూటీ కమీషనర్, జిల్లా ప్రత్యేక అధికారిణి విద్యాలత, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, డిఆర్డిఓ కె. శ్రీరామ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రామారావు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మి, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్లు, వార్డు కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరల ఓట్లతో గెలిచి వరాలను మర్చిపోతారా? ప్రభుత్వానికి తెలంగాణ వడ్డెర సంఘం హెచ్చరిక

## వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు కేటాయించాలి

## నిర్ణయం తీసుకోకుంటే అసెంబ్లీని ముట్టడిస్థాం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గం ఏళ్లతరబడి అన్యాయానికి గురవుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణను నియోజకవర్గ అధ్యక్షుడు బండారు మహేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారు మహేష్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు అధికారంలోకి రాకముందు వడ్డెరలను అక్కున చేర్చుకొని, గెలిచిన తర్వాత విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని జడ్చర్ల సభలో ప్రకటించారు. గతంలో రేవంత్ రెడ్డి కూడా వడ్డెరల సమస్యలపై అప్పటి ప్రభుత్వానికి బహిరంగ లేఖ రాశారని గుర్తు చేశారు. 2023 ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేజీ 31, లైన్ 5 లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని స్పష్టంగా పేర్కొన్నారని వారు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 27 నెలలు గడుస్తున్నా వడ్డెరల అభ్యున్నతిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లోనే ఈ క్రింది డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని, వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన వడ్డెరలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో స్పష్టత రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెరలందరినీ ఏకం చేసి అసెంబ్లీ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వడ్డెర నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హాఫీజ్‌పేట్‌లో మార్చి 14న దావత్-ఎ-ఇఫ్తార్ విందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును

## -ఆహ్వానించిన మిద్దెల మల్లారెడ్డి, అల్లావుద్దీన్ పటేల్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా 2026 మార్చి 14న హఫీజ్‌పేట్‌లో నిర్వహించనున్న దావత్-ఎ-ఇఫ్తార్ విందుకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును శేరిలింగంపల్లి నియోజకవర్గ యువ నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హఫీజ్‌పేట్‌లో ఆయనను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. రంజాన్ మాసంలో ఐక్యత, సామరస్యానికి ప్రతీకగా ఈ ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతకు ఎప్పుడూ ప్రోత్సాహం అందించే హరీష్ తీంశీ ఆశీర్వాదం తమకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి ఆయన హాజరై ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిద్దెలతో పాటు ఎం.డి.అలావుద్దీన్ పటేల్ బీఆర్ఎస్, కొండాపూర్ డివిజన్ ఇన్‌చార్జ్, సంతోష్ నాయుడు, మజీద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై అవగాహన సదస్సు

### ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని సద్వినియోగం చేసుకోండి....ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి12(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ: జిల్లా అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించే కార్యక్రమం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సును వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి , జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రభుత్వం రూపొందించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చేలా రూపొందించబడిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేయడం ఈ కార్యాచరణ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, అదనపు కలెక్టర్ రవి, డీఆర్‌డీఏ అధికారి మేన శ్రీను, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్ మానస రాంప్రసాద్, జక్కుల రవీందర్,విజయశ్రీ రజాలి,మామిండ్ల రాజు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## మాటల కాలం ముగిసిందిడచేతలతో పనితనం చూపిస్తున్న నాయకుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి12(లోకల్ గైడ్ న్యూస్):శంకుస్థాపనలు చేసి ఊరుకునే నాయకుడు కాదు,పనులు పూర్తయ్యే వరకు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణే ఆయన నైజం,మాటల కాలం ముగిసిందిచేతలతో పనితనం చూపిస్తున్న నాయకుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.ఇటీవల 6వ డివిజన్ పరిధిలోని బొక్కలగడ్డ ప్రాంతంలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గురువారం రోజు ఉదయం అక్కడే పర్యటించి పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు.రోడ్డు నిర్మాణ పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా, వేసిన రోడ్లపై వాటర్ క్యూరింగ్ జరుగుతుందా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అనే అంశాలను దగ్గరుండి పరిశీలించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టంగా సూచించారు.ప్రజలకు మన్నికైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, బీసీ సెల్ చైర్మన్ బొమ్మతి క్రాంతి, డివిజన్ అధ్యక్షులు శివాజీ, సీనియర్ నాయకులు బాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి వికలాంగుల దీక్షను విజయవంతం చేయాలి

### బిఎన్ పి ఆర్ డి అధ్యక్షుడు బాబు

నారాయణపేటమార్చి12(లోకల్ గైడ్):వికలాంగులకు పింఛన్ 6 వేలు చేయాలని,ఎంపిక అయిన లబ్ధిదారులకు పరికరాలు వెంటనే పంపిణీ చేయాలనీ బడ్జెట్లో నిధుల కేటాయింపులు పెంచాలనీఇతర డిమాండ్లతో ఎంఎల్ 13నా హైదరాబాద్ లో నిర్వహించే సామూహిక నిరాహార దీక్షను విజయవంతం చేయాలని ఎన్ పి ఆర్ డి మండల అధ్యక్షుడు బాబు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 27 నెల లు అవుతుందనీఅసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విక లాంగుల పెన్షన్4016 నుండి 6000 లకు పెంచడం తో పాటు చేయూత పెన్షన్స్ 2016 నుండి 4000 లకు పెంచి, 2023 డిసెంబర్ నెల నుండే అమలు చేస్తామని ప్రకటించి విస్మరించారని అన్నారు.అధికారంలోకి వచ్చి 27 నెలలు అవుతున్న పెన్షన్ పెంపుకోసం ప్రభుత్వం ఆలోచించకపోవడం అంటే చేయూత లబ్ధిదారులను మోసం చేయడమే అవుతుందన్నారు.2026-27 వార్షిక బడ్జెట్లో పెన్షన్స్ పెంపు దలకు అవసరమైన నిధులు ప్రభుత్వం కేటాయించాలనీ, వికలాంగుల సంక్షేమనికి 5 శాతం నిధులు కేటాయించా లని డిమాండ్ చేశారు. ప్రజాపాలన అంటే ఎన్నికలకు ముందు మాట ఇచ్చి మాట తప్పడమేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వం పై ఒత్తిడి పెంచెందుఇందిరా పార్కు వద్ద జరిగే దీక్షకు మాగనూర్ మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రజా ప్రతినిధుల పాలన ప్రజలు మెచ్చేలా ఉండాలి

### మంత్రి శ్రీహరి




నారాయణపేట మార్చి 12(లోకల్ గైడ్)నూతన ప్రజా ప్రతినిధుల పాలన ప్రజలు మెచ్చేలా ఉండాలని రాష్ట్ర పాడి, మత్స్య పరిశ్రమ క్రీడలు యువజన శాఖా మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట లో జరిగిన ప్రజా ప్రతినిధుల శిక్షణ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ బాపు జీ కలలు గన్న గ్రామ స్వరా జ్యం కోసం మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు గాయత్రి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మంలో 272 మంది సర్పం చులు 72 మంది కౌన్సిలర్లు పాల్గొన్న శిక్షణ కార్యక్రమంలో మంత్రి వారికి దిశా నిర్దేశం చేశారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్పంచులకు చెక్ పవర్ ఇచ్చి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. సర్పంచ్ పదవి అంటే ఆషామాషీ కాదని , మున్సిపల్ చైర్మన్ పదవి కూడా ఎంతో కీలకమని తెలిపారు. పుట్టిన ,మరణ ధ్రువీకరణ పత్రం అందజేసే సర్పంచ్, చైర్మన్ పదవులు ఎంతో కీలకమని అన్నారు. మనం పుట్టిన ప్రాంతానికి సేవ చేసే అవకాశం దొరకడం గొప్ప అదృష్టమని సర్పంచ్ లకు హితోపదేశం చేశారు. తాను సర్పంచ్ నుండి మంత్రి స్థాయికి ఎదిగానని తెలిపా రు. మన గ్రామాలను అభి వృద్ధి చేసి పది తరాల వరకు గుర్తుండిపోయేలా చైర్మన్ లు, సర్పంచ్ లు పనిచేయా లన్నారు. 99 రోజులు ఈ కార్యక్రమం లో పలు అంశాల ను చేర్చడం జరిగిందని మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుం దని తెలిపారు. గ్రామాలకు ఏ అవసరం ఉన్నా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. మన ప్రాంత వాసి అయిన ముఖ్యమంత్రి ఉన్నందున ఈ గడ్డ అంతా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.5 వేల కోట్ల తో మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యా యని తెలిపారు. ఎకరానికి 20 లక్షలు ఇచ్చి భూ నిర్వాసి తులను ఈ ప్రభుత్వం ఆదు కున్నదని మంత్రి వెల్లడించా రు. వరికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి, పండిచి న పంటను సన్న బియ్యం గా మార్చి రేషన్ షాపుల ద్వారా పేదలకు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. సంక్షేమ పథకాల్లో ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్ టీ సి అద్దె బస్సుల నిర్వహణ తో వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పట్ల, డ్రగ్స్ పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. 25 కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మాణం కొరకు మంజూరు చేస్తాం అని మంత్రి వాకిటి శ్రీహరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణిందర్ రెడ్డి, ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, నారాయణపేట జిల్లా లోని మున్సిపల్ చైర్మన్లు , వైస్ చైర్మన్లు, సర్పంచ్లు కౌన్సిలర్లు ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నాటక రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ.

ఢిల్లీకి చేరిన మిర్యాలగూడ ఖ్యాతి

చెరిగిపోని చిరునామ

సాంఘిక నాటిక హర్ష క్రియేషన్స్, విజయవాడ

నీళ్ళు నీళ్ళు" సాంఘిక నాటిక నటరాజ డ్రమటిక.

అసోసియేషన్, పెందుర్తి, విశాఖపట్నం

"వివాహ బంధం" సాంఘిక నాటిక.

మయూరి ఆర్ట్స్ క్రియేషన్స్, వరంగల్.




మిర్యాలగూడ మార్చి 12 (లోకల్ గైడ్ తెలంగాణ ) తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్.. మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీలు మరియు నృత్యోత్సవాలు నాల్గవ రోజు ప్రముఖ పారిశ్రామికవేత్తలు కర్నాటి రమేష్ బండారు కుశలయ్య గొల్ల రామశేఖర్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. నాటక రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ...ఢిల్లీకి చేరిన మిర్యాలగూడ ఖ్యాతి దీనికి విశేష కృషి చేస్తున్న మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు సెక్రటరీ పులి కృష్ణమూర్తి శర్మ కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ శ్రమ వెలకట్టలేనిదన్నారు. మిర్యాలగూడకు ఇంతటి ఖ్యాతిని అందించిన కళాకారులకు ఏమిచ్చినా తక్కువే అవుతుంది రేపటి తరానికి ఈ నాటికలు కనుమరుగు కాకుండా ఉచిత నటనకు సంబంధించిన తరగతులు ప్రారంభించాలని అందుకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ముందుగా పాటల పోటీలను నిర్వహించి అనంతరం నాటికల ప్రదర్శన నిర్వహించారు. నాటికల అనంతరం నటీనటులకు.. నిర్వాహకులకు పారితోషకంతో పాటు షీల్డు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శ్రీమతి శైలజ, సరస్వతి, శ్రీమతి నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పి ఆర్ టి యు కొండంత అండ

### పి అర్ టి యు జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి



నారాయణపేట మార్చి 12(లోకల్ గైడ్)ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా పి ఆర్ టి యు కొండంత అండగా నిలుస్తుందని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా దామ రగిద్ద మండలం లో పనిచే స్తూ పి ఆర్ టి యు టి ఎస్ క్రియాశీలక కార్యకర్తలుగా ఉంటూ అకాల మరణం చెందిన జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం అశోక్ కుమార్ కుటుంబానికి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మొగల్ మడక ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్ కుటుంబానికి పి అర్ టి యు సంఘం సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కుల ను దామరగిద్ద మండల కేంద్రం లోని ఎం ఆర్ సి భవనం వద్ద జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు వై జనార్ధన్ రెడ్డి, పి.వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి ఎస్.కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజే శారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు సంఘం ఎల్లప్పుడూ ఉపా ధ్యాయుల సంక్షేమం కోసం వారి భద్రత కోసము పనిచే స్తుందని అన్నారు. ఇప్పటివ రకు ఉపాధ్యాయుల సంక్షే మం కోసం 54 సంవత్స రాలుగా ముఖ్యమంత్రిల ద్వారా అనేకమైన జీవోలను ఇప్పించి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచే స్తుందని అన్నారు. అదేవిధం గా అనుకోకుండా ప్రమాదం జరిగి లేదా సాధారణ మర ణం చెందిన సంఘ కార్యక ర్తలకు సంఘ పక్షాన లక్ష రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ డబ్బులు వారి కుటుంబానికి ఎంతో కొంత సహాయపడ తాయని అన్నారు.ఈ విధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారము, సంక్షేమము,భద్రత, పాఠశా లల పరిరక్షణ దేయంగా పనిచేస్తున్నామని అన్నా రు ,ప్రస్తుతము రాష్ట్ర ప్రభు త్వము ఉపాధ్యాయుల కోసం హామీలను ఇవ్వడం జరిగిందని కానీ వాటి అమలు పరచడంలో జాప్యం జరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వము వెంటనే హామీలను అమలు చేయాల ని కోరారు .ఒకవేళ హామీలు అమలు చేయకపోతే సంఘ పక్షాన ఉద్యమ బాట పట్టక తప్పదని ప్రభుత్వాన్ని కి తెలియజేస్తూ అవసరమైతే అందరు ఉద్యమానికి సంసి ద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా మండల విద్యాధికారి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు ఉపాధ్యా యులకు వచ్చిన అన్ని జీవోలు పి అర్ టి యు ద్వారానే వచ్చాయని ప్రస్తు తము సిపిఎస్ రద్దు, పి అర్ సి, డి ఏ లు,హెల్త్ కార్డులు పెండింగ్ బిల్లులు సాధనకు నడుము కట్టాలని అన్నారు. చెక్కులను అందుకున్న జిహె చ్ఎం సతీమణి ఎం నిర్మల పీఎస్ హెచ్ఎం కూతురు అనిత మాట్లాడుతూ వారి కుటుంబంలోని వ్యక్తులు చనిపోయాక కూడా సంఘ ము ద్వారా ఇలాంటి కార్య క్రమం చేపట్టినందుకు కృత జ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల జి ఎచ్ ఎం సురేష్ ,దామర్ గిద్ద మండల అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమేష్ నారాయ ణపేట మండల అధ్యక్షులు టి.ఎస్ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు శంభు లింగం తిప్పన్నా, ప్రకాష్, మోహన్ రెడ్డి,విజయ్ కుమార్,ఉసెనప్ప ,సత్యనారాయణ,విజయలక్ష్మి,నరేష్,సక్సెనా, నాగేందర్,రత్నయ్య ఉపాధ్యాయులుపాల్గొన్నారు

## త్రివేణి విద్యార్థులకు ఇండియన్ బ్రిలియంట్




(ఖమ్మం: లోకల్ గైడ్) ఒలంపియాడ్ అవార్డులుస్థానిక త్రివేణి పాఠశాల విద్యార్థులకు నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో అవార్డులు రావడం పట్ల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ టాపర్ గా ఐదవ తరగతి కి చెందిన అమరనేని నందన్, క్రియేటివ్ పెయింటింగ్ ఒలంపియాడ్ లో స్టేట్ టాపర్ గా మూడవ తరగతి చెందిన అమరనేని మనస్వి తేజకు, అలాగే నేషనల్ మాథ్స్ ఒలంపియాడ్ లో జిల్లా టాపర్ గా ఐదవ తరగతికి చెందిన వంగల ధీరజ్, క్రియేటివ్ పెయింటింగ్ ఒలంపియాడ్ లో జిల్లా టాపర్ గా ఐదవ తరగతికి చెందిన భీమాల కారుణ్యకి, ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాలకు చెందిన వైస్ ప్రిన్సిపాల్ స్వప్న కి బెస్ట్ వైస్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో అత్యుత్తమ ర్యాంకులు కైవశం చేసుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చైర్ పర్సన్,కౌన్సిలర్లను సన్మానించిన చేయూత



నారాయణపేట మార్చి 12:(లోకల్ గైడ్)చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట మున్సిపల్ చైర్మన్ కొండా శ్వేత సత్యయాదవ్,వైస్ చైర్మన్ భర్త జి.ఆర్ రెడ్డి,14వ వార్డ్ కౌన్సిలర్ అరుణ మనోహర్ లను గురువారం ఆ సంస్థ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి అంబేద్కర్ చిత్ర పటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షు రాలు పి ఈశ్వరమ్మ చేత స్వ చ్ఛంద సంస్థ ప్రధాన కార్య దర్శి టి మాధవ్ చేయూత స్వచ్ఛంద సంస్థ నెంబర్స్ పి రమేష్ సోఫీ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనలో డాక్టర్ నీలం ఇంజేటికి పీహెచ్‌డీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి ప్రతినిధి): హైదరాబాద్‌లోని గీతం విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని నీలం ఇంజేటికి పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రదానం చేయబడింది. ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఆమె విజయవంతంగా తన సిద్ధాంత వ్యాసాన్ని పూర్తి చేసి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. ప్రయోగాత్మక జంతువులలో నాడీ సంబంధిత రుగ్మతలకు వ్యతిరేకంగా సంభావ్య మూలికల యొక్క న్యూరోప్రొటెక్టివ్ ప్రభావం' అనే అంశంపై ఆమె పరిశోధన చేసి థీసిస్ సమర్పించారు. ఈ పరిశోధనకు ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ మార్గదర్శకత్వం వహించారు. ఈ విషయాన్ని గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ పరిశోధనలో ముఖ్యంగా అల్జీమర్స్ ఎఅంముంవ వంటి నాడీ సంబంధిత వ్యాధులపై ఔషధ మొక్కల ప్రభావాన్ని అధ్యయనం చేశారు. సాంప్రదాయ మూలికా వైద్యంలో ఉపయోగించే ఇండిగోఫెరా ప్రోస్టేట్, లాంటానా కెమరా మొక్కల ఫైటోకెమికల్, చికిత్సా లక్షణాలపై ఈ అధ్యయనం దృష్టి సారించింది. సిలికో మాలిక్యులర్ డాకింగ్, జీసీ-ఎంఎస్ విశ్లేషణ, ప్రయోగాత్మక జంతు అధ్యయనాల ద్వారా అమిలాయిడ్-బీటా, ఎసిటైల్ కోలినెస్టెరేస్ వంటి అల్జీమర్స్‌కు సంబంధించిన కీలక లక్షణాలతో మొక్కల నుంచి లభించిన సమ్మేళనాలు ఆశాజనక ప్రభావం చూపినట్టు పరిశోధన వెల్లడించింది. అదేవిధంగా ప్రయోగ నమూనాలలో గణనీయమైన యాంటీ ఆక్సిడెంట్ చర్యలు, జ్ఞాపకశక్తి, అభ్యాస సామర్థ్యంలో మెరుగుదల కనిపించినట్టు తెలిపారు. ఈ మూలికా వనరులు భవిష్యత్తులో అల్జీమర్స్ వ్యాధికి కొత్త చికిత్సా విధానాల అభివృద్ధికి దోహదపడతాయని, తదుపరి క్లినికల్ పరిశోధనలకు మార్గం సుగమం చేస్తాయని పరిశోధన సూచిస్తున్నట్టు పేర్కొన్నారు.డాక్టర్ నీలం ఇంజేటి పీహెచ్‌డీ సాధించిన సందర్భంగా జీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మతో పాటు వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది ఆమెను అభినందించారు.

## రోడ్డు భద్రతపై షార్ట్ ఫిల్మ్స్, రీల్స్ పోటీ..

### సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఆహ్వానం







సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా ప్రచారంలో భాగంగా ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ఓపెన్ రోడ్ సేఫ్టీ షార్ట్ ఫిల్మ్స్, రీల్స్ మేకింగ్ పోటీ నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో ఫిల్మ్ మేకర్లు, డైరెక్టర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, విద్యార్థులు, సృజనాత్మక వ్యక్తులు, సాధారణ ప్రజలు పాల్గొనవచ్చు. పాల్గొనే వారు రాంగ్ సైడ్ డ్రైవింగ్, ప్రమాదకర డ్రైవింగ్, లేన్ డిసిప్లిన్, హెల్మెట్ వినియోగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్, సీట్ బెల్ట్ వినియోగం, అతివేగం, డిఫెన్సివ్ డ్రైవింగ్ వంటి అంశాలపై వీడియోలు రూపొందించవచ్చు. వీడియో వ్యవధి 30 సెకన్ల నుంచి 90 సెకన్ల మధ్య మాత్రమే ఉండాలి. 90 సెకన్లకు మించిన వీడియోలను పరిగణలోకి తీసుకోరు. షార్ట్ ఫిల్మ్స్, రీల్స్ సమర్పణకు చివరి తేదీ 2026 మార్చి, 31న అందిన ఎంట్రీలను సృజనాత్మకత, విషయం నాణ్యత, సమాచార ప్రాముఖ్యత, వీడియో నాణ్యత, విజువల్ ఎఫెక్ట్స్ ఆధారంగా జ్యూరీ ఎంపిక చేస్తుంది. విజేతలకు 1వ, 2వ, 3వ స్థానాలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు. పాల్గొన్న అందరికీ అభినందన పత్రాలు, అర్హత కలిగిన వారికి సాంత్వన బహుమతులు కూడా ప్రదానం చేయబడతాయి. రోడ్డు భద్రతపై అవగాహన పెంచే ఈ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొని సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరుతున్నారు. సంప్రదించండి: ఫోన్: 8712684840 మెయిల్: ctpsocialmediateam@gmail.com

## నూతన దంపతులను ఆశీర్వదించిన బానోతు మంజుల మదన్ లాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి : సింగరేణి మండలం గిద్దెవారిగూడెం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకుడు పొడుగు హరీష్-అనూష లా వివాహానికీ హాజరై నూతన వధువరులాకు సంతోషం తో అవధులు లేని ప్రేమానురాగాలతో.. మీ వైవాహిక జీవితం ఆనందంగా నిండు నూరేళ్లు , పిల్ల పాపలతో కళకళం ఉండాలని ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బానోతు మంజుల మదన్ లాల్.ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డొంకెన రవీందర్ , భూక్యా చందు , బానోతు రాజేష్, ధారవత్ వికాస్ , జడల కళ్యాణ్ , జుంకీలాల్ , శంకర్ , బర్మావత్ కోటి , మూతి కోటేశ్వరరావు , సోది కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత కమలాపురం సర్పంచ్ తేజవత్ బాబురావు కు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఘనంగా నీవాళ్లు

### -కారేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 12 : కారేపల్లి మండలం పాత కమలాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ తేజ బాబురావు బుధవారం రోజు సాయంత్రం సమయం లో ఒక్కసారిగా విపరీతమైన ఛాతి నొప్పి రావడం తో ఖమ్మం లోనీ ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి సమయలో మరణించడం జరిగింది. బాబు రావు హఠత్ మరణ వార్త విన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హైదరాబాద్ వెళ్ళు ప్రయాణ మార్గంలో వెంటనే వెనుతిరిగి ఖమ్మం లోని హాస్పిటల్ లో ఉన్న బాబురావు దేహాన్ని సందర్శించి పూల మాలతో ఘనంగా నీవాళ్లు అర్పించడం జరిగింది....గురువారం ఉదయం కారేపల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అయినా మాజీ ఎం పీ పీ లు బానోత్ దేవల నాయక్ , రాష్ట్ర మహిళ నాయకురాలు పగడాల మంజుల , జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ దేవస్థాన చైర్మన్ అడ్డ గోడ ఐలయ్య , నాయకులు వడ్డే అనంతరామయ్య , చాగంటి కోటయ్య, గౌడ్ నరసింహారావు , ఆవుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గుగులోతు శ్రీను , స్థానిక నాయకులు, మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు , మండల మండల అభివృద్ధి అధికారులు సర్పంచ్ బాబురావు కు ఘనంగా పూల మాలలతో నివాళులర్పించడం జరిగింది . కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఒక మంచి యువ నాయకుని కోల్పోయామని విచారం వ్యక్తం చేసింది బాబురావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, మండల కాంగ్రెస్ కమిటీ బాబురావు కుటుంబానికి అండగా ఉంటుందాని, భార్యాబిడ్డలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ సానుభూతి , ప్రగడ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## సింగరేణి మండలంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### -విద్యాశాఖ అధికారి జయరాజు తెలిపారు.



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 12 : మార్చి 14 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ బోర్డ్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పక్కడ్ బంధిగా పూర్తి చేసినట్లు సింగరేణి మండల విద్యాశాఖ అధికారి ( ఎం ఈ వో ) జయరాజు తెలిపారు. ఖమ్మం జిల్లా సింగరేణి మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొత్తం 3 పరీక్ష కేంద్రాలలో 610 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కారేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది, కారేపల్లి తెలంగాణ మోడల్ పాఠశాలలో 210 మంది, కోమట్ల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సి.సెంటర్) లో 200 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు చెప్పడం జరిగింది.

## అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ



మిడ్జిల్ మార్చి 12(లోకల్ గైడ్ ):అంబేద్కర్ గారి కాంస్య విగ్రహం ఏర్పాటు విషయమై విగ్రహ కమిటీ సభ్యులు, సంఘం నాయకులు మరియు సీనియర్లు కలిసి ఎమ్మెల్యే గౌరవ శ్రీ అనిరుధ్ రెడ్డి గారిని కలిసి వినతి చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరగా, ఎమ్మెల్యే




అనిరుధ్ రెడ్డి స్పందిస్తూ విగ్రహాన్ని తానే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ఇచ్చిన హామీకి విగ్రహ కమిటీ సభ్యులు, సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ అధ్యక్షులు బరిగేల వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు బాలయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్ సాగర్, ప్రచార కార్యదర్శి రవీంద్ర, సంఘం అధ్యక్షులు బరిగేల దేవయ్య, సంఘం సీనియర్ నాయకులు దానియేలు, బుచయ్య, ఎం. వెంకటయ్య, ఏ. మల్లేష్ (ఉప సర్పంచ్), మమత మాన్యం, వార్డు సభ్యులు రమేష్, వెంకటయ్య, బాలస్వామి, ప్రభు దాస్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా సర్పంచ్ ల సమావేశం

కలెక్టర్ అతిథి గా విచ్చేసిన సర్పంచ్ ల కార్యక్రమం లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అన్నారం సర్పంచ్ లావణ్య రామక్రిష్ణ




( లోకల్ గైడ్ షాద్ నగర్) ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా శంషాబాద్ వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లతో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఫరూక్ నగర్ మండలం అన్నారం గ్రామ సర్పంచ్ లావణ్య రామక్రిష్ణ కూడా ఈ సమావేశంలో పాల్గొని కలెక్టర్ సూచనలు మరియు మార్గదర్శకాలను వినిపించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం సర్పంచ్‌లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం, గ్రామ అభివృద్ధిని వేగవంతం చేయడం మరియు ప్రభుత్వ విభాగాల అధికారులతో సమన్వయంగా పనిచేయడం గురించి అవగాహన కల్పించడం. ఈ కార్యక్రమంలో అన్నారం సర్పంచ్ లావణ్య రామకృష్ణ రాయికల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ ఎలికట్ట సర్పంచ్ నాకిరని నర్సింలు రామేశ్వరం సర్పంచ్ మానస సురేష్ దేవునిపల్లి సర్పంచ్ లలితమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ డైసిషన్ టెన్త్ బిషప్రిక్ ప్యానెల్ లో రెవరెండ్ బీడీపీ రవీంద్ర




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : డోర్నకల్ డైసిషన్ టెన్త్ బిషప్రిక్ ప్యానెల్ లో రెవరెండ్ బీడీపీ రవీంద్ర విజయాన్ని కాంక్షిస్తూ విజయ సన్నాహ సమావేశము శ్రీ లక్ష్మీ చంద్ర ఏసి ఫంక్షన్ హాలులో జరిగింది . మే నెల 20న జరిగే పదోవ డోర్నకల్ అధ్యక్ష పీఠాధిపతి ఎన్నికలు జరగబోతున్నాయి . డోర్నకల్ అధ్యక్ష మండల సీనియర్ నాయకులు శ్రీ కాలవ దేవ దాసు , పాల్వంచ సీనియర్ నాయకులు శ్రీ కోలపూడి శాంతి కుమార్ , భద్రాచలం మరియు శ్రీ అగస్టీన్ ప్రేమ్ రాజు , ఇల్లందు మరియు డోర్నకల్ అధ్యక్ష మండలములో ట్రెజరర్ గా పనిచేసిన శ్రీ శుభకర్ ఆశీర్వాదం మరియు సుమారు 1000 మంది సభ్యులు వచ్చి తమ మద్దతును తెలియజేశారు . బిషప్రిక్ ప్యానెల్ లో రెవరెండ్ బీడీపీ రవీందర్ , రెవరెండ్ ఎం ఆనందరావు , రెవరెండ్ పి జె ఫ్రాంక్లిన్ , రెవరెండ్ దేవదానం పోటీ చేస్తున్నారు . కావున సభ్యులందరూ తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధికమైన మెజారిటీతో గెలిపించాలని గురువులు దాసన్ సభ్యులు శ్రేయోభిలాషులు కోరారు . ఈ కార్యక్రమములో దొడ్డ అశోక్ , కందుల డేవిడ్ , పిల్లి విజయ పాల్ , బి జోసెఫ్ రామారావు , తోకల ప్రవీణ్ , వీడిఐ జయరాజు నిర్వహించినారు . అలాగే బిషప్రిక్ ప్యానెల్ విజయాన్ని కాంక్షిస్తూ దైవజనులు ప్రార్థించినారు .

## పాఠశాలల సుందరీకరణకు పెయింట్ బాకెట్లు.

- త్వరలో ముస్తాబు కానున్న ప్రభుత్వ పాఠశాలలు.

- మండల విద్యాధికారి నర్సింగ్ రావు.




లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను సుందరీకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. దాంట్లో భాగంగా, పాఠశాల భవనాలను అందంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన పెయింట్ బాకెట్లను ప్రభుత్వ అధికారులు మండలంలోని 35 ప్రభుత్వ పాఠశాలలకు అందజేశారు.పాఠశాలల గోడలు, తరగతి గదులు, ప్రాంగణాన్ని శుభ్రంగా మరియు ఆకర్షణీయంగా మార్చేందుకు ఈ పెయింట్‌ను ఉపయోగించనున్నారు. ఈ సందర్భంగా విద్యాధికారి నర్సింగ్ రావు మాట్లాడుతూ... పాఠశాలల సుందరీకరణతో విద్యార్థులకు మంచి వాతావరణం ఏర్పడి చదువుపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు.అలాగే పాఠశాలలు అందంగా ఉంటే విద్యార్థులు ఆనందంగా చదువుకునే వాతావరణం ఏర్పడుతుందని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వస్తారని పేర్కొన్నారు. ఈ పెయింట్ ద్వారా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే

# పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుంది.

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 12.( లోకల్ గైడ్).ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, మున్సిపల్ కాన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యతలు ఉన్నాయని, ప్రజలతో మమేకమై పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలను పొందుతారని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో ప్రజలు అనేక సమస్యలతో ఉంటారని, వారి సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, తన వంతు సహకారం మున్సిపాలిటీల అభివృద్ధికి ఎల్లప్పుడు ఉంటుందని మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా విద్యతోనే మార్పు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకునేలా చూడాలని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పారిశుధ్యం పై దృష్టి సారించాలని, అలాగే బడ్జెట్ సమావేశాలు నిర్వహించి మున్సిపాలిటీలను సవ్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ,వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక రూపొందించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పనిచేసి అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించాలని కలిసికట్టుగా పనిచేస్తే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. పన్నుల వసూలు పై కూడా దృష్టి పెట్టాలన్నారు. అభివృద్ధితో పాటు, రోడ్డు భద్రత ,యువత మత్తుపదార్థాల బారిన పడకుండా ఉండడం, తదితర సామాజిక అంశాలపై కూడా దృష్టి సాధించాలని తెలిపారు. 10400 కోట్ల రూపాయలతో చేపట్టనున్న హైదరాబాద్- విజయవాడ జాతీయరహదారి విస్తరణ పనులకు టెండర్లు పిలవడం జరిగిందని ,320 కోట్ల రూపాయలతో నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు రహదారి విస్తరణకు టెండర్లు పిలిచామని, మాల్- హైదరాబాద్ లైన్ విస్తరణ పనులు కూడా చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు,కౌన్సిలర్లు దృష్టి సారించాలన్నారు .జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు ప్రజల సమస్యలు తెలుస్తాయని, మున్సిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు, సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మమేకమై ప్రజలకు సౌకర్యాలు, సేవలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, తాను కూడా జిల్లాలో పర్యటించినప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ,అదేవిధంగా ప్రజావాణిశంలో సమస్యల కోసం ప్రజలు సమర్పించే సమస్యలపై కూడా దృష్టి సారిస్తాన్నారు. ఉగాదికి సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని, వెంటనే మున్సిపల్ బడ్జెట్ సమావేశాలను ఏర్పాటు చేసి బడ్జెట్ అంచనాలపై చర్చించాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను షెడ్యూల్ ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేటర్లకు,కౌన్సిలర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం సంతోషమని, నూతన ప్రజాప్రతినిధులు ప్రజల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన తీసుకుని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజల కోసం పనిచేయాలని, ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలను తెలుసుకొని అవగాహన పొందినప్పుడే క్షేత్రస్థాయిలో ప్రజలకు మంచి చేయగలుగుతారని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేసే పలు ప్రభుత్వ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, వీడియోల ద్వారా మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు. పలువురు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన తమకు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికతో పాటు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం సంతోషంగా ఉందని, ఇది తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జే, శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపుకలెక్టర్,, నల్గొండ ఆర్ డి వై. అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ధరణి పోర్టల్ ద్వారా రైతులకు తీవ్ర అన్యాయం.

- భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి.- రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడానికి ఎంజైన్మెంట్ సర్వే.

- పైలెట్ ప్రాజెక్టు కింద గిర్మాపూర్ గ్రామం ఎంపిక.- ఇప్పటికే దాదాపు 434 ఎకరాల సర్వే పూర్తి- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా వేలాది మంది రైతులు తమ భూములను కోల్పోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకొచ్చామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్దేముల్ మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి సమగ్ర భూసర్వే కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో, సర్వే జరుగుతున్న రైతు రాంరెడ్డి పొలాన్ని సందర్శించి, సర్వే సమయంలో ఎదురవుతున్న సమస్యల గురించి సర్వేయర్ ను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రక్రియ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం,ధరణి స్థానంలో భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని తెలిపారు.గత పాలకుల నిర్లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థ గందరగోళానికి గురైందని, రెవెన్యూ వ్యవస్థ పటిష్టత కొరకు ఎంజాయ్ మెంట్ సర్వే చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఈ సర్వే ద్వారా పట్టా సర్వే నెంబర్ స్థానంలో భూదార్ నెంబర్ ప్రవేశపెట్టబడుతుందని వివరించారు. భూ సర్వేలో భాగంగా, పట్టా భూమి, గ్రామకంఠం, ప్రభుత్వ భూములను స్పష్టంగా వేరు చేసి గుర్తించడం జరుగుతుందని తెలిపారు. సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు పారదర్శకమైన, సుస్థిరమైన భూ రికార్డు వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి,నాయకులు లొంక నర్సింలు, రాంరెడ్డి తోపాటు రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పది పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు



- నిర్భయ నీడలో పది పరీక్షలు.

- మూడు కేంద్రాల్లో పరీక్షలు రాయనున్న 568 మంది విద్యార్థులు.

- 32 మంది సిబ్బందితో కొనసాగనున్న పరీక్షలు.

- పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు.

- మండల విద్యాధికారి నర్సింగ్ రావు.

లోకల్ గైడ్/తాండూర్: రేపటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేసినట్లు పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్ రావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో పది పరీక్షలకు సంబంధించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 14 నుంచి జరిగే పది పరీక్షలకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని అన్నారు. ముఖ్యంగా పెద్దేముల్ మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో 568 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు వెల్లడించారు. ఈ పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభమై వచ్చే ఏప్రిల్ 13 వ తేదీన ముగుస్తాయని వివరించారు.కాగా పరీక్షల సమయం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కొనసాగుతాయని అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 200 మంది విద్యార్థులు, బాలికల పాఠశాలలో 188 మంది విద్యార్థులు, అదేవిధంగా మండల పరిధిలోని మంబాపూర్ పాఠశాలలో 180 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. వీరికి మూడు పరీక్ష కేంద్రాల్లో ముగ్గురు సూపరిండెంటెంట్ తో పాటు డిపార్ట్మెంట్ ఆఫీసర్లను ఏర్పాటు చేసినట్లు స్పష్టీకరించారు. అదేవిధంగా 30 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆయా పరీక్ష కేంద్రాలలో మంచినీటి సౌకర్యంతో పాటు బెంచీలు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, మెడికల్ సిబ్బంది వంటివి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు అందరూ ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు మొబైల్, స్మార్ట్ వాచీలు, వంటివి అనుమతించరని తెలిపారు. విద్యార్థులు భయాన్ని వీడి గందరగోళానికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ప్రతి పరీక్షకు నాలుగు రోజుల గ్యాప్ ఉంటుందని, ఈ గ్యాప్ సమయంలో మంచిగా రివిజన్ చేసుకొని, 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

### పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు.

పరీక్ష కేంద్రం, పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందుగానే పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రానికి సమీపంలో జిరాక్స్ సెంటర్లు ఓపెన్ చేయకుండా ముందుగానే నోటీసులు అందజేశామని స్పష్టం చేశారు.

## ఘనంగా జోయాలుక్కాస్ షోరూమ్‌ను ప్రారంభించిన మంత్రి,ఎమ్మెల్యే




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి12(లోకల్ గైడ్ న్యూస్):ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వరుసగా మూడు రోజుల్లో నాలుగు కొత్త షోరూమ్‌ల ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది, ఇందులో భాగంగా హన్మకొండ నక్కలగుట్టలో జోయాలుక్కాస్ రెండవ షోరూమ్ ను గురువారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించి, జోయాలుక్కాస్ యజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ కొత్త ప్రారంభోత్సవాల గురించి మాట్లాడుతూ ఇది భారతదేశంలో వారి విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయన్నారు. కొత్తగా ప్రారంభించే వాటిలో వరంగల్‌లో రెండవ షోరూమ్ గురువారం, విజయనగరంలో సరికొత్త షోరూమ్ మార్చి 13న శ్రీకాకుళంలో, రెండవ షోరూమ్ మార్చి 14 శనివారం గుంటూరులో ప్రారంభించబడతాయని, ఈ వేగవంతమైన విస్తరణ ప్రాంతంలో పెరుగుతున్న కస్టమర్ డిమాండ్‌ను అందుకోవడానికి బ్రాండ్ బలమైన నిబద్ధతను నొక్కి చెబుతుందని వెల్లడించారు. జోయాలుక్కాస్ ప్రత్యేకమైన రిటైల్ భావనకు అనుగుణంగా, కొత్తగా ప్రారంభించిన ప్రతి షోరూమ్‌ను ఆధునిక ఇంటీరియర్‌లు, విశాలమైన లేఅవుట్‌లు, అత్యుత్తమ సౌకర్యాలతో వినియోగదారులకు సులభమైన, సౌకర్యవంతమైన షాపింగ్ అనుభూతిని అందించేలా రూపొందించారని పేర్కొన్నారు. వినియోగదారులు ఒకే చోట బంగారం, వజ్రాలు, విలువైన రాళ్ళు, ప్లాటినం వివాహ ఆభరణాల విస్తృత శ్రేణిని చూడవచ్చని, వ్యక్తిగతీకరించిన సేవల ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు. తయారీ ఛార్జీలపై ఫ్లాట్ 40% తగ్గింపుతో ఒక పరిమిత కాలపు ప్రారంభ ఆఫర్‌ను మార్చి 29 వరకు అందిస్తోందని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో జిడబ్ల్యుఎంసీ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తడక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి హెడ్మాస్టర్ రవికుమార్

జడ్.పి.హెచ్.ఎస్ బూర్గుల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ నియోజకవర్గం బూర్గుల జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఈరోజు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా పాఠశాల వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు




సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రవికుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రవికుమార్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం లు కేటాయించాలని బిజెపి భిక్షాటన.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని షాప్ షాపుకు తిరుగుతు జోలె పట్టి బిక్షాటన చేసిన జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో బిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి,జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బెల్లంపల్లి పట్టణంలో బుధవారం విడుదల చేసిన డబల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించిన జాబితాను విడుదల చేసారని,ఆ జాబితాలో కాంగ్రెస్ నాయకులకైతే ఇందిరమ్మ ఇళ్లు,డబల్ బెడ్ రూం లైన వస్తాయి అనే విధంగా ఆ జాబితా ఉందని ఆరోపించారు. గతంలో ఇద్దరు కాంగ్రెస్ నాయకులు ఒక డబుల్ బెడ్ రూమ్ రావాలంటే 3లక్షల రూపాయలు ఇచ్చే వాళ్లను చూసుకోండి వాళ్ళకి ఇప్పిదం అని మాట్లాడుకున్న రికార్డింగ్ బెల్లంపల్లిలో చాలామంది వినే ఉంటారు. ఇప్పుడు ఈ లిస్టులో ఒక్కొక్కరి చొప్పున 3లక్షలు వసూలు చేస్తే సుమారు 5కోట్ల కుంభకోణం అని,ఈ కుంభకోణం ఎవరి కనుసన్నల్లో జరుగుతుందో స్థానిక ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. నిరుపేద ప్రజలు లక్షల రూపాయల లంచం ఇచ్చే పరిస్థితిలో లేరు కాబట్టి వారి పక్షాన బిజెపి నాయకులు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ కుంభకోణం ఎమ్మెల్యేకు తెలియకుండానే జరుగుతుందా అని వారు ప్రశ్నించారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే బిజెపి తరపున పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోమాస కమల,కోడి సురేష్,సంతోష్ అగర్వాల్,సుక్క మల్లేష్,తోటపల్లి ఓం సాయి,పుల్లూరి రాము,పుల్లె ప్రశాంత్,ఎర్రోజు శ్రీనివాస్,జంగంపల్లి సాగర్,పోలోజు సందీప్,గాదసూర్య తేజ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెరుగుతుంది

- మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి



మహబూబ్ నగర్ మార్చ్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో నిర్వహించిన శిక్షణ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు పైఅవగాహన కలుగుతుందని మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ జానకి అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఎస్పీ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కూడా నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులకు ఒక శిక్షణ వంటిదని,ఈ కార్యక్రమంలో ప్రణాళిక ప్రకారం నిర్వహించిన కార్యక్రమాలు వచ్చే 5 సం.లు కూడా తమ పదవీ కాలంలో కార్య క్రమాలు సమర్థంగా అమలు చేయ వచ్చని అన్నారు.కార్యక్రమంలోసమస్యలు తెలుసుకుని పరిష్కారం కు అవకాశం కలుగుతుందని అన్నారు.పోలీస్ శాఖ ద్వారానో టు డ్రగ్స్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారుస్కూల్,పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కలిగించాలని,ఎక్కడైనా విద్యార్థులు డ్రగ్స్



వినియోగించిన ,సరఫరా జరిగినా పోలీసులకు ఫోన్, వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలి అన్నారు.వారి పేరు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారుసురక్షితం గా చేరడం అనే కార్యక్రమం కూడా అవగాహన కలిగించనున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాల బారిన పడి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని గణాంకాలతో వివరించారురాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా పలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ ఒక రోజు శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)" ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లోని ప్రజలకు చేరవేయడంమే లక్ష్యమని ఆయన చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సరైన దిశానిర్దేశం పొందుతారని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రతి సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్ తమ తమ గ్రామ పంచాయతీలను సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో ముందుకు తీసుకుపోయి, వారి గ్రామాలను, వార్డులను, ఆదర్శంగా నిలిపే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పని చేస్తూ ప్రజలకు సేవ చేయాలని, తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ మేయర్ జి .మమత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు తమ పరిపాలనా సామర్థ్యాన్ని నిరూపించుకునే గొప్ప అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి, వాటిని గ్రామీణ స్థాయిలో ప్రజలకు సమర్థవంతంగా అమలు చేయుటకు పాటుపడాలని తెలిపారు. అదేవిధంగా, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మల్లు నరసింహా రెడ్డి కూడా మాట్లాడుతూ వారి విలువైన సలహాలు, సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు, రిసోర్సెస్ పార్సన్స్ పి పి టి ప్రెజెంటేషన్ ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల మీద శిక్షణలో హాజరైన ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ కూడా సర్పంచులకు, కౌన్సిలర్లకు, కార్పొరేటర్లకు పంచాయతీ రాజ్,మున్సిపల్ చట్టాల మీద అవగాహన కల్పించి వారి విధులు, బాధ్యతల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్. బి హరిప్రియ, ఆర్.డి.ఓ ఈ. నవీన్, ఇంచార్జ్ డి.పి.ఓ జెడ్. పి. సి. ఇ. ఓ వెంకట్ రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ ము బాల్కోటి, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యం....

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

గ్రామాలలో ఉన్న ఇన్ ఫ్రా పనులు పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలి

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ప్రజాప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల




ఖమ్మం, మార్చి -12:లోకల్ గైడ్ :ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ఇతర ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళలు స్థానిక సంస్థల ఫలితాలలో ఎక్కువ శాతం విజయం సాధించారని తెలిపారు. పీఎం, సీఎం లకు ఉన్న అధికారాలు గ్రామాలు, పట్టణాలలో స్థానిక సంస్థలకు ఉంటుందని తెలిపారు. ప్రతి శాఖకు సంబంధించి రివ్యూ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. రాజకీయాల్లో స్థానిక సంస్థల్లో పని చేసిన నాయకులు గొప్ప స్థాయికి ఎదుగుతారని అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు అందించిన శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల సొమ్ము న్యాయబద్ధంగా ఖర్చు చేయాలని, ఊరిలో ఉన్న చెరువు కాపాడుకుంటూ చేపలు పెంచడం ద్వారా లక్షల రూపాయల వరకు మత్స్య సంపద సృష్టించవచ్చని అన్నారు. రోడ్ల వెంబడి కొబ్బరి చెట్లు పెంచి వాటి ద్వారా ఆదాయం సంపాదించే గ్రామ పంచాయతీలు కూడా మన దేశంలో ఉన్నాయని, సొంత ఆదాయ మార్గాలుగ్రామ పంచాయతీలు పెంచుకోవాలని సూచించారు. ఉచితాల వల్ల ప్రయోజనం రాదని, ప్రజలను భాగస్వామ్యం చేస్తే సత్ఫలితాలు ఉంటున్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని , ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం తో అటువంటి పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలలో మొక్కలు నాటేందుకు ఎంత ఖర్చు చేస్తున్నారు, ఎన్ని బ్రతుకుతున్నాయి వంటి అంశాలకు పక్కా లెక్కలు ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. గ్రామంలో కరెంటు స్తంభాల వద్ద మొక్కలు నాటవద్దని అన్నారు. సర్పంచ్ బాధ్యతగా పని చేస్తే గ్రామాలు బాగుపడతాయని అన్నారు. గ్రామంలో ఉన్న మంచి తారు రోడ్డు మీద కేజీ వీల్స్ వాడితే సర్పంచ్ చర్యలు తీసుకోవాలని, మంచి రోడ్లను పాడు చేసుకొని మరమ్మత్తు నిధుల కోసం నాయకులకు ప్రతిపాదనలు పంపితే ఫలితం ఉండదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజలకు మౌళిక వసతుల కల్పన కోసం పదవిలో ఉన్నా లేకపోయినా తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని, డబ్బులు మాత్రమే ప్రధానం కాదని, మన మాట తీరు, ప్రజల భాగస్వామ్యం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. కోతుల సమస్య గ్రామంలో తీవ్రంగా ఉందని, వాటిని తరలించే పరిస్థితి మనకు వచ్చిందని, దీనికి కారణం మానవ తప్పిదమని, అడవులు కొట్టవద్దని, రోడ్లు విస్తరించాలని చెబితే తనను రెండుసార్లు ఓడించారని, అయినా సరే అడవుల సంరక్షణ, రోడ్ల విస్తరణకు తాను కట్టుబడి ఉంటానని, దీర్ఘకాలిక ప్రయోజనాలే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంలో తనతో పని చేసిన ఉద్యోగులు, కలెక్టర్ లకు మంచి పేరు వచ్చిందని అన్నారు. ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు, భద్రాచలం ఆలయానికి రైల్వే లైన్ తెచ్చేందుకు కృషి చేస్తున్నామని, వచ్చే జూన్ నాటికి జిల్లాలో 5 నియోజకవర్గాలకు గోదావరి జలాలకు తరలిస్తామని తెలిపారు. కాల్వ పనులకు రైతులు అడ్డుపడితే స్థానిక ప్రజాప్రతినిధులు సముదాయించి పనులు జరిగేలా చూడాలని, గాలిలో ప్రాజెక్టులు కట్ట లేమని , భూమి మీదే కట్టాల్సి ఉంటుందని, రైతులకు మెరుగైన పరిహారం అందిస్తామని అన్నారు. గ్రామాలలో ఉన్న వైద్యశాలలు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంటూ అక్కడ పనిచేసే సిబ్బంది సమయానికి వచ్చేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. నూతన తహసిల్దార్ కార్యాలయాలు, పంచాయతీ భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దశల వారీగా నిధులు వస్తాయని తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రకృతివనం, డంపింగ్ యార్డ్ , స్మశాన వాటిక ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టి వినియోగంలోకి తీసుకుని రావాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, రోడ్ సేఫ్టీ, హెల్త్ వంటి వివిధ థీమ్స్ గురించి ప్రజాప్రతినిధులకు శిక్షణ అందించామని అన్నారు. రాష్ట్ర క్యాబినెట్ దిశానిర్దేశం మేరకు 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, ఆసుపత్రులు అంగన్వాడీ కేంద్రాలలో, పట్టణాలు, ప్రతి చోట పారిశుధ్య పనులు చురుగ్గా సాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో ఖమ్మం జిల్లాలో విజయవంతంగా 99 రోజుల కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, డిఆర్డిఓ కె. శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాంబాబు, బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

-సైబరాబాద్ క్రైమ్ డిసిపి




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో నిందితుడికి కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించింది. వికారాబాద్ జిల్లా బాల్కంపేట్‌కు చెందిన లాలు ప్రసాద్ యాదవ్ (25)ను కోర్టు దోషిగా తేల్చి జీవిత ఖైదుతో పాటు రు.5,000 జరిమానా విధించింది. ఈ కేసు క్రైమ్ అబఎవతీ.145/2023 యు/ఎవం 302 ఐపిసి ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) చట్టం సెక్షన్ 3(2)(జఉ) కింద నమోదు చేయబడింది. 2023 ఫిబ్రవరి 9 ఉదయం సుమారు 9 గంటల సమయంలో మియాపూర్ బస్ స్టాప్ వద్ద చెరకు రసం అమ్మే గొండ్ల దత్తు అనే వ్యక్తి, బస్ స్టాప్ వెనుక భాగంలో ఆర్టీసీ కౌంటర్, పబ్లిక్ టాయిలెట్ల మధ్య ఓ వ్యక్తి రక్తపు మడుగులో మృతదేహంగా పడి ఉండటాన్ని గమనించాడు. మృతదేహం వద్ద రక్తంతో తడిసిన గ్రానైట్ రాయి, విరిగిన బీర్ బాటిల్ ముక్కలు, చిన్న కత్తి కనిపించాయి. దీనిపై పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో మృతుడు సంగారెడ్డి జిల్లా లక్డారం గ్రామానికి చెందిన ఎర్రోల్ల ప్రవీణ్‌గా గుర్తించారు. నిందితుడు లాలు ప్రసాద్ యాదవ్ మృతుడికి రు.2000 అప్పుగా ఇచ్చినట్లు తెలిసింది. 2023 ఫిబ్రవరి 8 రాత్రి మియాపూర్ బస్ స్టాప్ వెనుక మద్యం సేవిస్తున్న సమయంలో డబ్బుల విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఆగ్రహంతో నిందితుడు బీర్ బాటిల్, గ్రానైట్ రాయితో దాడి చేయడంతో ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు 2023 ఫిబ్రవరి 10న నిందితుడిని అరెస్ట్ చేసి, దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన రంగారెడ్డి జిల్లా ప్రత్యేక సెషన్స్ జడ్జి ఎం.భవాని, నిందితుడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు శిక్ష విధించారు.

## జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ చైర్మన్ గా డాక్టర్ జే.రామ్మోహన్



మహబూబ్నగర్ మార్చ్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)టిపిసిసి అనుబంధమైన డాక్టర్స్, మెడికల్, హెల్త్ విభాగం జిల్లా చైర్మన్ గా డాక్టర్ జె రామ్మోహన్ నియమితులయ్యారు. టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం.రాజీవ్ నియామక పత్రం జారీ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ రామ్మోహన్ కు డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కొత్వాల్ నియామక పత్రం అందజేశారు. జిల్లాలో డాక్టర్స్, మెడికల్ సెల్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, రాజేందర్ రెడ్డి, సీజే బెనహర్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, లింగం నాయక్, డాక్టర్ విజయ్ కాంత్, డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ రఘు సుప్రీత్, డాక్టర్ సంపత్ , మాజీ తహసిల్దార్ చెన్న కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలి.
## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా).



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 12 (లోకల్ గైడ్).అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 1931 మార్చి 12న ఆవిర్భవించిన సందర్భంగా అనంతరం గ్రామంలో ఐద్వా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీని ఎన్నుకొని జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ చేత జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొండ అనురాధ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై హత్యలు, అత్యాచారాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అరికట్టడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. నేరాలు చేసిన వారిని కఠినంగా శిక్షించకుండా బెయిల్ ఇచ్చి కొందరు బీజేపీ మంత్రులు సన్మానించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సనాతన ధర్మం పేరుతో మనధర్మశాస్త్రాన్ని ప్రోత్సహిస్తూ మహిళలను వంటింటికే పరిమితం చేసేలా చూస్తోందని, మహిళలను రెండో తరగతి పౌరులుగా చూడటం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో మధ్యతరగతి మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ప్రకటించి, మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వడం, కళ్యాణ లక్ష్మి పథకం కింద బంగారం ఇవ్వడం, పెన్షన్లు పెంచడం వంటి హామీలు ఇచ్చినప్పటికీ, రెండున్నర సంవత్సరాలు గడిచినా వాటిని అమలు చేయడంలో విఫలమైందని అన్నారు.మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, నేరస్తులను కఠినంగా శిక్షించాలని, నిత్యావసర వస్తువుల ధరలు , గ్యాస్ ధరలను తగ్గించాలని, ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఐద్వా నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి:అధ్యక్షురాలు: రుద్రాక్ష లక్ష్మి, కార్యదర్శి: ఖమ్మంపాటి లక్ష్మమ్మ.,సహాయ కార్యదర్శి: హేమలతఉపాధ్యక్షురాలు: వెలుగు పున్నమ్మకోశాధికారి: నాంచారమ్మసభ్యులు: వసంత, మహేశ్వరి, యాదమ్మ, పద్మ, మల్లిక, అంజమ్మ, రమణమ్మ, సరోజ, యాదమ్మ తదితరులు పాల్గొనారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా సంక్షేమ పథకాల అమలు

– అసెంబ్లీ ఎన్నికల్లో చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం



(లోకల్ గైడ్ ): రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా పలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తున్నదని తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నేపథ్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఈ ఒక రోజు శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)" ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లోని ప్రజలకు చేరవేయడంమే లక్ష్యమని ఆయన చెప్పారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సరైన దిశానిర్దేశం పొందుతారని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రతి సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్ తమ తమ గ్రామ పంచాయతీలను సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో ముందుకు తీసుకుపోయి, వారి గ్రామాలను, వార్డులను, ఆదర్శంగా నిలిపే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పని చేస్తూ ప్రజలకు సేవ చేయాలని, తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యులై విజయవంతం చేసేందుకు సహకారం అందించాలి:జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ మార్చ్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా పాలన ప్రగతి పాలన 99 రోజుల కార్యక్రమం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బు గుప్తా తెలిపారు.గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అనంత మారుతి గార్డెన్,పంక్షన్ హాల్ లోసర్పంచ్ లు, కౌన్సిలర్ లు, కార్పొరేటర్, మున్సిపల్ చైర్మన్ లు,మేయర్ లకు నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమం కు జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించి శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు పది అంశాలతో షెడ్యూల్ ప్రకారం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, కౌన్సిలర్ లు, కార్పొరేటర్ లు,చైర్మన్ లకు పంచాయతీ రాజ్,మున్సిపల్ చట్టం ప్రకారం విధులు,బాధ్యతలు,అధికారాలు పై శిక్షణ లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారుగ్రామాలు, వార్డులు , కార్పొరేషన్ డివిజన్ల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడానికి మంచి అవకాశం లభించిందన్నారు. ప్రజాప్రతినిధులుగా ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే విషయాలను తెలుసుకునే మంచి అవకాశం ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా కలుగుతుందని చెప్పారు.ఇటీవల ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ఆమె అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ప్రారంభించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి అనుగుణంగా ప్రతి గ్రామ పంచాయతీ, వార్డు, డివిజన్‌లో పేదలు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు.ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు గ్రామాల పాలన బాధ్యతలను చేపట్టారని, అధికారంతో పాటు బాధ్యతలు కూడా పెరిగాయని ఆమె పేర్కొన్నారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి కృషి చేసి వారికి నమ్మకం కల్పించాలని సూచించారు.అలాగే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా పొందాలో మార్గనిర్దేశం చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం రూపొందించి వాటిని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఆమె తెలిపారు.కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం, పరిశు భ్రత, ప్రజారోగ్యం, పేదల సంక్షేమం మరియు



గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించడం, స్థానిక పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగుపరచడం, విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రచారం నిర్వహించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు.మండలం లో ఎం.పి.డి.ఓ లు,గ్రామం లో పంచాయతీ కార్యదర్శి షెడ్యూల్ వారీగా ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు గ్రామాలు, మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ ప్రాంతాల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమస్యలు ఎదురైతే జిల్లా పరిపాలన పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ ఖుష్బు గుప్తా హామీ ఇచ్చారు.నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగస్వామ్యులై సహకారం అందించి విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వం మహాలక్ష్మి పథకం లో భాగంగా ఆర్. టి.సి బస్సుల్లో మహిళలఉచిత ప్రయాణం,ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్ కు 500 రూ.లు సబ్సిడీ,గృహ జ్యోతి పథకం ద్వారా200 యూనిట్ ల లోపు వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా,ఇందిరమ్మ ఇళు ్ల,మహిళా శక్తి ద్వారా మహిళల సాధికారత కు వివిధ కార్యక్రమాలు,,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా5 లక్షల నుంచి 10 లక్షల రూ లకు పెంచి వైద్య చికిత్స ,తదితర కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు.సర్పంచ్ లు, కౌన్సిలర్ లు, కార్పొరేటర్, మున్సిపల్ చైర్మన్ లు,మేయర్ లకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమం ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఖుష్బు గుప్తా, శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి,పాల్గొన్న ఎస్.పి.డి.జానకిరాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి,మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, పురపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ మమత,భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ ముడా వత్ బాల్కోటి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి,దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, తదితరులు.

# రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని నడుస్తుంది

- దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి
- ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మహబూబ్నగర్ మార్చ్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను రూపొందించిందని అన్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా

**పట్టణాలు, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని అన్నారు**


ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ గా 5 దశల్లో 10 ప్రాధాన్యత అంశాలతో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు 99 రోజులు జరుగుతాయని తెలిపారు.ఏప్రిల్2 గ్రామసభలు గ్రామస్థాయి కార్యక్రమాలుఏప్రిల్ 16 మండల,మున్సిపల్ స్థాయి కార్యక్రమాలుమే 2 నియోజకవర్గస్థాయి కార్యక్రమాలుమే 22 జిల్లాస్థాయి కార్యక్రమాలుజూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమాలను..ప్రజా ప్రతినిధులు, అధికారులు, అందరం అంకిత భావంతో పని చేసి విజయవంతం చేద్దామని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు.ప్రజాపాలన-పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పారిశుద్యం మరియు పైల్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ & అలైవ్ (రోడ్డు భద్రత), సంక్షేమం, పిల్లల రక్షణ మరియు డ్రగ్స్ నిర్మూలన, రైతు సంక్షేమం మరియు వ్యవసాయం, విద్య, యువత మరియు క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం చేసే ఈ ప్రణాళికలో అందరం భాగ్యస్వాములై విజయవంతం చేద్దామని అన్నారు. జిల్లా ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో నిర్వహించిన శిక్షణ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు పైఅవగాహన కలుగుతుందని అన్నారు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కూడా నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులకు ఒక శిక్షణ వంటిదని,ఈ కార్యక్రమంలో ప్రణాళిక ప్రకారం నిర్వహించిన కార్యక్రమాలు వచ్చే 5 సం.లు కూడా తమ పదవీ కాలంలో కార్య క్రమాలు సమర్థంగా అమలు చేయ వచ్చని అన్నారు.కార్యక్రమంలోసమస్యలు తెలుసుకుని పరిష్కారం కు అవకాశం కలుగుతుందని అన్నారు.పోలీస్ శాఖ ద్వారానో టు డ్రగ్స్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారుస్కూల్,పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కలిగించాలని,ఎక్కడైనా విద్యార్థులు డ్రగ్స్ వినియోగించిన ,సరపరా జరిగినా పోలీసులకు ఫోన్, వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలి అన్నారు.వారి పేరు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారుసురక్షితం గా చేరడం అనే కార్యక్రమం కూడా అవగాహన కలిగించనున్నట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాల బారిన పడి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని గణాంకాలతో వివరించారురాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా పలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ ఒక రోజు శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ)" ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లోని ప్రజలకు చేరవేయడంమే లక్ష్యమని ఆయన చెప్పారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి సరైన దిశానిర్దేశం పొందుతారని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రతి సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్ తమ తమ గ్రామ పంచాయతీలను సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో ముందుకు తీసుకుపోయి, వారి గ్రామాలను, వార్డులను, ఆదర్శంగా నిలిపే విధంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పని చేస్తూ ప్రజలకు సేవ చేయాలని, తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ మేయర్ జి .మమత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు తమ పరిపాలనా సామర్థ్యాన్ని నిరూపించుకునే గొప్ప అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లి, వాటిని గ్రామీణ స్థాయిలో ప్రజలకు సమర్థవంతంగా అమలు చేయుటకు పాటుపడాలని తెలిపారు.అదేవిధంగా, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మల్లు నరసింహా రెడ్డి కూడా మాట్లాడుతూ వారి విలువైన సలహాలు, సూచనలు తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు, రిసోర్సెస్ పార్సన్స్ పి పి టి ప్రెజెంటేషన్ ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల మీద శిక్షణలో హాజరైన ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ కూడా సర్పంచులకు, కౌన్సిలర్లకు, కార్పొరేటర్లకు పంచాయతీ రాజ్,మున్సిపల్ చట్టాల మీద అవగాహన కల్పించి వారి విధులు, బాధ్యతల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్. బి హరిప్రియ, ఆర్.డి.ఓ ఈ. నవీన్, ఇంచార్జ్ డి.పి.ఓ జెడ్. పి. సి. ఇ. ఓ వెంకట్ రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ ము బాల్కోటి, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో ప్రతిపక్షం అడ్రస్ గల్లంతు?

**ప్రజా సమస్యలు గాలికి!ఫంక్షన్లకే పరిమితమైన నేతలు!**

**ప్రశ్నించే గొంతుక ఏది? సామాన్యుడి గోడు పట్టించుకోని విపక్షంపై ప్రజల ఆగ్రహం.**

అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అంటే ప్రజల తరపున పోరాడే ఒక కవచం. అధికార పార్టీ దారి తప్పినప్పుడు కడిగిపారేసే అంకుశం. కానీ, అశ్వారావుపేట మండలంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఇక్కడ ప్రతిపక్షం ఉందా? అన్న అనుమానం సగటు పౌరుడికి కలుగుతోంది. ప్రజా సమస్యలు పుట్టెడు ఉన్నా, అధికార పార్టీ అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నా, ప్రతిపక్ష నేతలు మాత్రం కేవలం ఫంక్షన్లు, పార్టీలు, శుభకార్యాలకే పరిమితమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో మిగిలిన రాజకీయ పార్టీల ధోరణి కూడా ఈ విధంగానే ఉందని బాధిత ప్రజలు ఆరోపిస్తున్నారు. అశ్వారావుపేట నడిబొడ్డున ఉన్న దొంతికుంట చెరువు కబ్జాకు గురవుతుంటే, ఐదు కోట్ల రూపాయల ప్రజా ధనంతో ఆ ఆక్రమణలను చట్టబద్ధం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. రైతుల కాలువలు పూడ్చివేసి ఆయకట్టును దెబ్బతీస్తుంటే, అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రతిపక్ష పార్టీ కనీసం ఒక వినతిపత్రం ఇవ్వడానికి గానీ, ధర్నా చేయడానికి గానీ ముందుకు రాకపోవడం వెనుక ఉన్న లోపాయికారీ ఒప్పందాలేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులు మొదలై ఏళ్లు గడుస్తున్నా పూర్తి కావట్లేదు. నిత్యం దుమ్ము, ధూళి, కాలుష్యంతో ప్రజలు రోగాల పాలవుతున్నారు. అధికారులు, అధికార పార్టీ నాయకులు లాభనష్టాల బేరీజు వేసుకుంటూ కాలక్షేపం చేస్తుంటే, ప్రతిపక్షం నోరు మెదపడం లేదు. ప్రజల ఆరోగ్యం కంటే




నాయకులకు తమ వ్యక్తిగత సంబంధాలే ముఖ్యమయ్యాయా? రెండు ఎకరాల స్థలంలో సుమారు 300 మంది పేదల ఇళ్లను కనీసం నోటీసు ఇవ్వకుండా నేలమట్టం చేసిన ఉదంతం అశ్వారావుపేటలో కలకలం రేపింది. గూడు కోల్పోయిన పేదవాడి కన్నీరు తుడువాల్సిన బాధ్యత ప్రతిపక్షానికి లేదా? రాజకీయ లబ్ధి కోసం కాకపోయినా, మానవత్వంతోనైనా వారి పక్షాన నిలబడాల్సిన నేతలు ఫంక్షన్లలో బిజీగా ఉండటం శోచనీయమని, రామన్నగూడెం భూ సమస్యలు దశాబ్దాలుగా నలుగుతున్నాయని, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చి రెండేళ్లు దాటినా బిల్లా దాఖల భూముల పట్టాల ఊసే లేదని, ఉడుముల బండ వలస ఆదివాసి గిరిజనులపై అటవీ అధికారుల దాష్టీకం కొనసాగుతుందని, అటవీ భూముల పట్టాల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, మరోవైపు మండలంలో బెల్టు షాపులు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయని, ఇంతటి అస్తవ్యస్త పరిస్థితుల్లోనూ ప్రతిపక్షం మౌనమే నీ భాష అన్నట్లు వ్యవహరిస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు. నీవు అధికారంలో ఉంటే నేను సహకరిస్తా నేను ఉంటే నువ్వు సహకరించు అన్నట్లుగా వాటాలు పంచుకుంటూ రాజకీయాలు చేస్తున్నారని సామాన్య ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ప్రతిపక్షం అంటే కేవలం ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వచ్చే యంత్రం కాదు. ప్రజల సమస్యల మీద ఉద్యమిస్తేనే భవిష్యత్తులో వారికి అధికారం సిద్ధిస్తుందని ప్రజలు నొక్కి చెబుతున్నారు. అశ్వారావుపేట ప్రతిపక్ష నేతలు ఇకనైనా ఏసీ గదుల నుంచి, ఫంక్షన్ల హంగామా నుంచి బయటకు రావాలని, క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను చూడాలని, రాజ్యాంగం కల్పించిన ప్రతిపక్ష హోదాకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో, చరిత్రలో అడ్రస్ లేని పార్టీలుగా మిగిలిపోక తప్పదని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

### హత్యయత్నం చేసిన వ్యక్తి అరెస్ట్

## టూ టౌన్ పోలీస్ స్టేషన్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి:నరేష్ (లోకల్ గైడ్ తెలంగాణ) ఫిర్యాదిదారుడు ఎండి అర్షద్ తండ్రి హుస్సేన్ సాజిద్ పుర సిద్దిపేట్ టౌన్ గారు తేదీ 10.01.26 రోజున సాయంత్రం అందాజా 05:30 గంటల సమయంలో తన పక్క షాప్ అతను అయినా ఎండి షాబుద్దీన్ తండ్రి గౌస్ గత కొన్ని రోజుల నుండి తన యొక్క మటన్ షాప్ సరిగా నడవడం లేదని, దానికి కారణం ఫిర్యాది మరియు తన తమ్ముడు షాహిద్ లు అని మనసులో పెట్టుకొని కక్ష పెంచుకొని ఇనుప రాడుతో ఫిర్యాదు తమ్ముడు షాయిద్ ను వెనకాల నుండి తలపై కొట్టగా రక్త గాయాలు అయి, అక్కడికి అక్కడే పడిపోయినాడని మరియు అడ్డువచ్చిన ఫిర్యాదిని ఇనుప రాడుతో కాళ్లపై కొట్టినాడని, షాయిద్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రి సిద్దిపేటకు, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రి సికింద్రాబాద్ తరలించినామని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి ఈరోజు12.03.26 నిందితుడైన ఎండి షాబుద్దీన్ అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగినదని సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలియజేశారు.

## టిపిసిసి ఎస్ సి చైర్మన్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గాంధీభవన్ వద్ద ఆయనను కలిసి గురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆయన పదవిలో విజయవంతంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షిస్తు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,ఎస్సీ సెల్ నాయకులు జమ్మికుంట విజయ్,పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## 109 సెల్ ఫోన్లు రికవరీ బాధితులకు అందజేసిన సిద్దిపేట పోలీసులు: సీపీ రష్మీ పెరుమాళ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి నరేష్: (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు సిద్దిపేట పోలీసులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి 109 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు పది లక్షల రూపాయల విలువైన 109 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఞఞఞ.ఙవఱతీ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుంటే మొబైల్ ఫోన్లను తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.మొబైల్ ఫోన్ పోయినప్పుడు ప్రజలు వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి జజు×= పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. జజు×= ద్వారా పోయిన మొబైల్



ఫోన్లను త్వరితగతిన గుర్తించి స్వాధీనం చేసుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం వ్యక్తిగత, సామాజిక భద్రతకు కూడా ప్రమాదం కావచ్చని, ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోయిన మొబైల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఈ సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 200 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసులకు, ముఖ్యంగా సీపీ రష్మీ పెరుమాళ్‌కు ధన్యవాదాలు తెలిపారుసాంకేతికతను వినియోగించి మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన బృందం, ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్ మరియు కానిస్టేబుల్ పి. రమేష్‌ను సీపీ అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, ట్రైనీ ఐపీఎస్ ఆయేషా ఫాతిమా, సిద్దిపేట ఏసీపీ రవీందర్, గజ్వేల్ ఏసీపీ నర్సింలు, ఇన్స్పెక్టర్లు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.పోలీస్ కమిషనర్ కార్యాలయం, సిద్దిపేట నుంచి జారీ చేయడమ

## టీఎన్జీవోస్ కాలనీలో గుంతల మయమైన రోడ్లు

-వెంటనే పనులు ప్రారంభించాలని..దేవరకొండ బాలకృష్ణ డిమాండ్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఉన్న టీఎన్జీవోస్ కాలనీలో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఏసి చైర్మన్ అరెకేపూడి గాంధీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని స్థానికులు తెలిపారు. పనులు ఆలస్యం కావడంతో ఇప్పటికే దెబ్బతిన్న రోడ్లు పూర్తిగా గుంతల మయంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. కాలనీలో అనేక విద్యాసంస్థలు, కమర్షియల్ కాంప్లెక్సులు, నివాస గృహాలు ఉండటంతో రోజూ వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. దెబ్బతిన్న రోడ్ల కారణంగా విద్యార్థులు, వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై స్పందించిన దేవరకొండ బాలకృష్ణ మాట్లాడుతూ.. ఇప్పటికే శంకుస్థాపన జరిగిన పనులను మరింత ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. కాలనీలో రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కాలనీ వాసులు కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మార్చి17న ఆందోళనలు.... మార్చి 18 నుండి సేవ్ సింగరేణి జాతా...

### ఏప్రిల్ లో సమ్మెను జయప్రదం చేయండి....




బెల్లంపల్లి (లోకల్ గైడ్)సమస్యల పరిష్కారానికి ఆందోళనల బాట పట్టడమే పరిష్కార మార్గం అని ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట స్వామి అన్నారు.గురువారం బెల్లంపల్లిలో ఆయన మాట్లాడుతుకార్మికవర్గం ఐక్యపోరాటాలతో తిరిగి సాధించుకున్న కార్పొరేట్ మెడికల్ బోర్డులో గత సంవత్సరం ఎసిబి కేసు నమోదు అయిందనే సాకుతో మెడికల్ బోర్డు నిర్వహణ ఆపడం దారుణం అన్నారు.కార్పొరేట్ మెడికల్ బోర్డును అవినీతిరహితంగా నడపడంలో విఫలమైన యాజమాన్యం ఎసిబి కేసులో దొరికిన బ్రోకర్లపై కేసులు పెట్టి అదుపు చెయ్యకుండా కుంటి సాకులతో బోర్డు ఆపివేసి సుమారు10నెలలుగా బోర్డుకు అప్లై చేసిన వారిని పిలవకుండా వారు అనారోగ్యంతో డ్యూటీలు చేయలేని పరిస్థితిలో ఉంటే వారిపై నాగాల పేరుతో చర్యలు తీసుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.మెడికల్ బోర్డు విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి దృష్టికి గుర్తింపు సంఘం ఏఐటియుసి తీసుకుపోయిన సందర్భంలో బోర్డు తప్పక పాతపద్ధతిలో కొనసాగిస్తామని హామీ ఇచ్చారని,బహిరంగసభల్లోను ప్రస్తావించారు కానీ ఆచరణలో ఇప్పటికీ అమలు కావడంలేదని అన్నారు.మెడికల్ ఫిట్ అయి,ట్రైనింగ్ కోసం సిద్ధంగా ఉన్న సుమారు 300మంది డిపెండెంట్లకు పోస్టింగ్ లు ఇవ్వకుండా రిటైర్ అయిన కార్మిక కుటుంబాలను ఆర్థికంగా,మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.గత సంవత్సరం ఎఐటియుసి కి గుర్తింపు సంఘం పత్రం రాగానే,మొదటి స్ట్రక్చర్ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు,కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావుతో కూడిన సెంట్రల్ నాయకత్వం స్ట్రక్చర్ కమిటీలో కార్మికుల సొంత ఇంటి పథకం,పెర్క్స్ పై ఇన్కంటాక్స్ కంపెనీయే చెల్లించాలనే డిమాండ్ చేయగా యాజమాన్యం సానుకూలంగా స్పంధించి కమిటీ వేసి పరిష్కరిస్తామని అంగీకరించారు.కానీ ఓ ట్రేడ్ యూనియన్ పట్ల పక్షపాతం వహిస్తు కాలయాపన చేశారే తప్ప ఇప్పటివరకు సమస్య పరిష్కారంకాలేదు అన్నారు.మారుపేర్లు గల కార్మికుల సమస్య,డిస్మిస్ కార్మికుల సమస్య పరిష్కరిస్తామని హైదరాబాద్లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తామని యాజమాన్యం కార్మికులను మభ్యపెడుతు ఇప్పటికీ కాలయాపన చేస్తున్నారని,సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యం వలన కొత్త మైన్స్ రాకపోవడం,ప్రభుత్వం నుండి సింగరేణికి రావాల్సిన బకాయిలు రావడంలేదని అన్నారు.సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం వలన జరిగిన కుంభకోణాలు,అవినీతి,టెండర్లలో జరిగిన అక్రమాలు,ఉత్పత్తి అవకతవకలపై విచారణ జరిపించి బాధ్యులైన వారిపై తగిన చర్య తీసుకోవాలనీ,సింగరేణిలో ప్లానింగ్ లోపాల వలన జరిగిన కోట్లాది రూపాయల నష్టంపై మరియు నైనీ బ్లాక్స్ పైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.సింగరేణిలో జరిగిన కోట్ల రూపాయల అవినీతిపై విచారణ జరపని యాజమాన్యం కార్మికులను మాత్రం విజిలెన్స్ పేరుతో చిన్నచిన్న తప్పులకు డిస్మిస్ చేయడం,కారుణ్య ఉద్యోగాలు ఎగ్గొట్టడం చేస్తున్నారని ఆరోపించారు.సమస్యలపై చర్చించి పరిష్కారం కొరకు 2026 మార్చి17న అన్ని మైన్స్,డిపార్ట్మెంట్లలో ధర్నాలు,నల్ల బ్యాడ్జీల ప్రదర్శనలు,మార్చి18న శ్రీరాంపూర్లో సేవ్ సింగరేణి జాతా ప్రారంభించి అన్ని ఏరియాల కార్మికులను చైతన్య పరుస్తు మార్చి 30న జాతా ముగింపులో భాగంగా కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా,ఏప్రిల్ నెలలో తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కార్మికవర్గానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,బెల్లంపల్లి బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ దాసరి తిరుపతి గౌడ్,బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్,చిప్ప నరసయ్య,మీనుగు లక్ష్మీనారాయణ,గొల్ల శ్రీనివాస్,డిఆర్ శ్రీధర్,మంతెన రమేష్,బొంకూరి రామచందర్, సాగర్,శశికుమార్, రామకృష్ణ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో దోహదపడుతుంది

### శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



(లోకల్ గైడ్ తెలంగాణ) వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ పట్టణ కేంద్రంలో నర్సింగ్ ఫంక్షన్ హాల్ నందు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ లకు శిక్షణ మరియు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన నూతన సర్పంచ్ లు మరియు పురపాలక సంఘం ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లకు స్పీకర్ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు.

### ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ...

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైనమిక్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో, దేశంలో పెద్ద స్థాయికి ఎదిగిన ప్రజాప్రతినిధులు ఎక్కువ మంది సర్పంచ్ లుగా, కౌన్సిలర్లు గా రాజకీయ జీవితం ప్రారంభించిన వారేనని, నేను కూడా ఎంపీటీసీ గా రాజకీయ జీవితం ప్రారంభించి ఎంపీపీగా తదుపరి శాసనసభ్యునిగా, మంత్రిగా, ఇప్పుడు రాష్ట్రంలో శాసన వ్యవస్థలో అత్యంత ఉన్నతమైన అసెంబ్లీ స్పీకర్ గా ఉన్నానని తెపుతూ...కింది స్థాయి నుండి వచ్చిన ప్రజాప్రతినిధులకు సామాజిక అంశాలు, పేదలకు అందించాల్సిన సేవలపై ఎక్కువ అవగాహన



ఉంటుందని ఆయన అన్నారు.కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఉంటుందని,ఇక్కడ ఎన్నికైన సర్పంచ్ లు, చైర్మన్లు, కౌన్సిలర్లలో ఎక్కువ మంది కొత్తవారే కాబట్టి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మీ విధులు, మీరు చేయవలసిన పనులపై మీకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని తద్వారా మీరు ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలను అందించగలుగుతారని ఆయన తెలిపారు.ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు రెండు కళ్ళ లాంటి వారు, అదేవిధంగా బండికి రెండు చక్రాల లాంటి వారని కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు . పథకాలు సమర్థవంతంగా ప్రజలకు అందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని స్పీకర్ సూచించారు.ఇప్పుడు గెలిచిన సర్పంచ్ లు, చైర్మన్లు, వార్డుల సభ్యులు అదృష్టవంతులు, రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన నడుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజారంజక పరిపాలన జరుగుతున్నదని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇప్పుడు పదవిలో ఉన్న మీ ద్వారా అమలవుతాయి కాబట్టి మీకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారుముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ , సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ళు, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, డ్వాక్రా మహిళలకు ఉచిత రుణాలు వంటి సంక్షేమ పథకాల అమలు గురించి అందరికీ అవగాహన కలిగించి అర్హులైన వారందరికీ అందే విదంగా పనిచేయాలని ఆయన తెలిపారు. తులం బంగారం, మహిళలకు ఆర్థిక భరోసా, పెన్షన్ల డబ్బులు పెంచడం వంటి వాటి గురించి మిమ్మల్ని ప్రజలు అడిగినప్పుడు మీరు వారికి అర్థమయ్యే విదంగా గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు, ఆర్థిక విధ్వంసం, ఇప్పుడు నెలకు 6500 కోట్ల రూపాయలు మిత్తి కడుతున్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని, ఆర్థిక పరిస్థితులు చక్కబడగానే త్వరలోనే ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

వేలు, లక్షల మందిలో ఒక్కరికి ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం వస్తుంది, మీకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల మనసులో నాటుకుపోయే విదంగా పనిచేయాలని సూచించారు.ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అందరూ కలిసి సమిష్టిగా గ్రామాలను, వార్డులను అభివృద్ధి చేసుకోవాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించాలని తెలిపారు.వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి, స్పీకర్ వంటి ఉన్నత స్థానాలలో ఉన్నామని నిధులు మంజూరు చేయించే బాధ్యత మాదని సమర్ధవంతంగా ఖర్చు చేసే బాధ్యత ప్రజా ప్రతినిధులదని ఆయన తెలిపారు.

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ...

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రనిధుల భాగస్వామ్యం, సహకారం అవసరమన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేవిధంగా కృషి చేస్తామన్నారు. గ్రామ సభల్లో ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరించబడతాయని కలెక్టర్ తెలిపారు.తాండూర్ శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవచేయడం అదృష్టంగా భావించాలన్నారు. 99 రోజులుగా నిర్వహించే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు జవాబుదారీ తనంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహమేహర, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జడ్పీ సీఈవో సుధీర్, డి మంగిలాల్, ఆర్డీవో వాసు చంద్ర, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లు గడ్డం అనన్య, పట్లోళ్ల నీరజ, రజిత లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హమాలీలకు సమగ్ర చట్టం చేయాలి..

### సిఐటియు డిమాండ్

హమాలీలకు సమగ్ర చట్టం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి సిఐటియు ఆధ్వర్యంలో గురువారం రోజు దేవరకద్ర మార్కెట్ యార్డులో హమాలీల జనరల్ బాడీ సమావేశం శేఖర్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగిస్తూ లోడింగ్ అన్లోడింగ్ పనుల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్న అమాలీలకు సమగ్ర చట్టం చేసి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాణిజ్య వ్యవస్థలో క్రియాశీలకంగా లోడింగ్ అన్లోడింగ్ ఆహార ధాన్యాలు మరియు సిమెంటు స్టీలు అనేక రకాల వాణిజ్య వస్తువులు ఎగుమతి దిగుమతులు చేస్తున్న అమాలీలకు ప్రమాదాలు జరిగిన ఎలాంటి నష్టపరిహారాలు అందడం లేదని, పిఎఫ్ ,ఈఎస్ఐ గ్రాడ్యుటీ లాంటి చట్టాలకు నోచుకోవడం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సమగ్ర చట్టం రూపొందించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులు, గోదాములు, షాపింగ్ మాల్లు, పరిశ్రమలు వ్యవసాయ ధాన్యం హమాలీలు ఎగుమతులు, దిగుమతులు చేస్తూ అనేక ప్రమాదాల గురవుతున్నారని. కాళ్లు ,చేతులు విరిగిన ఎలాంటి నష్టపరిహారం అందడం లేదని, భవనిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి సంక్షేమ పథకాలు అందించాలని

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య శిబిరం ప్రారంభం..

: దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గురువారము ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం దగ్గర ప్రకృతి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమము బిలకంటి.వెంకటాములు 50వ వివాహ సందర్భంగా వెంకటరములు చేతుల మీదుగా పట్టణ అధ్యక్షులు కల్వ కన్నయ్య శెట్టి, ప్రధాన కార్యదర్శి గుద్దటి చంద్రయ్య, జిల్లా మరియు పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు. దోమ హరికాంత్, దశరథ, గిరిశంకర్,నరేష్, అర్జున్, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ లో 99 రోజుల ప్రగతి పాలన మెడికల్ క్యాంప్ ప్రారంభము..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్ల చేత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ న్యావనంది శేఖర్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

## జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ మెడికల్స్ హెల్త్ విభాగం చైర్మన్ గా కాపా మురళి కృష్ణ



ఖమ్మం :లోకల్ గైడ్ :జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా డాక్టర్స్ మెడికల్ & హెల్త్ విభాగం జిల్లా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా డాక్టర్ కాపా మురళి కృష్ణ పదవీ స్వీకార కార్యక్రమం నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి పి సి సి కాంగ్రెస్ డాక్టర్స్ మెడికల్ & హెల్త్ విభాగం చైర్మన్ డాక్టర్ రాజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి పి సి సి డాక్టర్స్ & మెడికల్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మన్ రాజీవ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయిలో విస్తరించే భాగంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అత్యంత శ్రద్ధతో పని చేసే వ్యక్తిని సూచించడం శుభప్రదమని, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు శ్రీధర్ బాబు,దామోదర్ రాజనరసింహ లకు ధన్యవాదాలు తెలుపుతూ, వారి సలహా సూచనల మేరకు అన్ని జిల్లాలలో డాక్టర్స్ సెల్ అధ్యక్షులను నియమిస్తున్నామని మొదటగా ఖమ్మం జిల్లా కు వచ్చానని , పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే తన లక్ష్యంగా పనిచేస్తామని, ఈ జిల్లా లో కొత్తగా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ & హెల్త్ విభాగం చైర్మన్ కాపా మురళి కృష్ణ పదవికి వన్నె తెస్తారని వారికి కితాబు నిచ్చిన డాక్టర్ రాజీవ్. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ హెల్త్ విభాగం చైర్మన్ పదవీ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ రాజీవ్ కు, పదవీ స్వీకరణ గావిస్తున్న డాక్టర్ కాపా మురళి కృష్ణ కి అభినందనలు తెలిపినారు, డాక్టర్ ఈ పదవికి వన్నేతేవాలని, పేద ప్రజలకు వైద్యం అందించటంలో ముందుండాలని తద్వారా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, వైరా అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, దాసరి దానియేలు, రంగా జనార్ధన్,కిలారి అనిల్ కుమార్,వేల్పుల మురళి ఖమ్మం నగర ప్రముఖ వైద్యులు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితర నాయకులు పాల్గొన్నారు.


## ఖమ్మంలో ఘనంగా ఇఫ్తార్ విందు



ఖమ్మం,మార్చి 12 (లోకల్ గైడ):-పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఖమ్మంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం వారికి ఇఫ్తార్ విందును అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి,సహనం,సౌభ్రాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,ఉపమేయర్ ఫాతిమా జోహారా 38వ డివిజన్ కార్పొరేటర్ షౌకత్ అలీ,9వ డివిజన్ కార్పొరేటర్ నాగులమీరా తదితరులు ఇఫ్తార్ విందుని వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాయల్ నాగేశ్వరావు,మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ,మాజీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, ముక్తార్, అశ్రిఫ్, ఖాదర్ బాబా,గౌస్,జానీ మియా,ఇతర ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరై ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు...

## 10పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు.....

జిల్లా ఎస్పీ నితికా పంత్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించనున్న10వ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షలు ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని,జిల్లాలోని పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు పరిరక్షించేందుకు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 163అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నితికాపంత్ తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని 38పరీక్షా కేంద్రాల చుట్టు 200మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని నిషేధించామని,పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ ఆంక్షలు మార్చి14, 2026 నుండి ఏప్రిల్ 16,2026 వరకు పరీక్షలు జరిగే ప్రతి రోజు ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు అమలులో ఉంటాయని,పరీక్షా కేంద్రాల పరిసరాల్లో కర్రలు,రాళ్ళు,ఆయుధాలు ఇతర ప్రమాదకరమైన వస్తువులు తీసుకురావడం నేరం అని,పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ సభ...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,మాజీ శాసనసభ్యులు,ఎంసీపీఐయు పార్టీ వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవం సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు పిలుపునిచ్చారు. గురువారం శతజయంతి సభల గోడ ప్రజలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు కామ్రేడ్ ఓంకార్ తన ఆరున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఏ శక్తులకు లొంగ కుండా రాజకీయాలకు విలువలు అద్దిన రాజకీయ దురంధరుడు అని,నిత్యం ప్రజల కోసం జీవించిన ఆయనను శత్రువు హత్య దాడులు చేసిన చావుకు తలవంచని మృత్యుంజయుడనీ,ప్రజా సమస్యలపై చట్టసభలలో ప్రజాగణం వినిపించిన అసెంబ్లీ టైగర్ గా తెలుగు రాష్ట్రాల ప్రజల మెచ్చిన నిస్వార్ధ ప్రజా సేవకుడు అని అన్నారు. ఈ సభ జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు,ప్రజాతంత్ర వాదులు,వివిధ రాజకీయ వర్గాలు,కవులు,కళాకారులు,మహిళలు,యువజనులు విద్యార్థులందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి,ఆరెపల్లి రమేష్,తొగరి రాహుల్,మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు కాంపెల్లి రాధ,సబ్బని రాజశేఖర్,ఖమ్మం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సహారా ఇండియా కార్యాలయం ముందు బాధితుల ధర్నా....

## డిపాజిట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ సిసిసి ఎక్స్ రోడ్ వద్ద గల సహారా ఇండియా కార్యాలయం ముందు సహారా బాధితులు తాము కట్టిన డిపాజిట్లను వెంటనే చెల్లించాలని గురువారం వినతిపత్రం అందజేసి నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు డిపాజిటర్ లు మాట్లాడుతు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సహారా ఇండియా సంస్థపై గతంలో ఉన్న నమ్మకంతో తాము కష్టపడి పైసా పైసా పోగేసి కూడా పెట్టుకొని సంపాదించుకున్న వేలాది రూపాయలను సహారా సంస్థ ఏజెంట్ల మాయమాటలు నమ్మి సింగరేణి విశ్రాంత ఉద్యోగులు వయోవృద్ధులు ఒంటరి మహిళలు కూలినాలు చేసుకొనే పేద మధ్య తరగతి ప్రజలు చిరు వ్యాపారులు తదితరులు సహారా ఇండియా సంస్థలో కోట్లాది రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసారని కానీ తమకు డిపాజిట్లు నగదు తిరిగి ఇవ్వకపోవడం దారుణమని వారు పేర్కొన్నారు. కానీ సహారా ఇండియా సంస్థలో పిక్స్ డిపాజిట్ చేసిన లక్షలాది మంది ఖాతాదారుల పాలసీలు మెచ్యూరిటీలు పూర్తై ఏండ్లు,సంవత్సరాలు గడుస్తున్న లక్షలాది మంది సహారా ఖాతాదారులైన సీనియర్ సిటిజన్స్ వృద్ధ మహిళలను వయోవృద్ధులను సహారా ఇండియా ఆఫీసుల చుట్టు తమ చెప్పులు అరిగేలా తిప్పించుకుంటున్నారని ఆరోపించారు. నెల,మూడు నెలల ఆరు నెలల తర్వాత రండి అంటు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సహారా ఇండియా ఫిక్స్ డిపాజిట్ పట్టాలో తప్పులు ఉన్నాయని లాయర్ ద్వారా నోటరీ తేవాలని కలబొల్లి మాటలు చెప్తూ సంవత్సరాల తరబడి సహారా ఆఫీసుల చుట్టు తిపించుకుంటున్నారని పలువురు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. సహారా ఇండియాలో పాలసీలు మెచ్యూరిటీ పూర్తిఅయిన వారి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మరో 10రోజుల్లో డిపాజిట్ చేసిన ఖాతాదారులకు డబ్బులు వెంటనే చెల్లించాలని లేనియెడల బెల్లంపల్లి,మందమర్రి,మంచిర్యాల,నస్పూర్ సహారా కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున రిలే అమరణ నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ విషయమై ఎంపి,ఎమ్మెల్యేలు,స్థానిక ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్ లు చొరవ చూపి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు బీసీ సంఘాల నాయకులు గజెల్లి వెంకటయ్య,సహారా బాధితులు జి వెంకట్ రెడ్డి,పెద్దపల్లి మల్లయ్య,మోతే కాంతయ్య,డి రాజమౌళి,అంకం సతీష్,శంకర్,మల్లయ్య,పిరిపిరెడ్డి అరుణ,నక్షత్ర,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి.

ముస్సిపల్ చైర్మన్ కొండ దమయంతి..

ప్రజలు ప్రతి ఒక్కరు కూడా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ముస్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 99 వ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ దమయంతి, పిహెచ్‌సి దేవరకద్రలో ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఉచిత వైద్య శిబిరాలను సద్దినం చేసుకోవాలి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు చికిత్సలు చేసుకోవాలన్నారు . ఈ ఉచిత వైద్య 531 మంది పరీక్షలు నిర్వహించుకున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ దీపిక , డివైడిఎంహెచ్‌ఓ డా. శశికాంత్ , పీఓటీబీ డా. మల్లికార్జున్ , పిహెచ్‌సి వైద్య అధికారి డా. శరత్ చంద్ర, డా. శృతి, డా. సాయికుమార్, డా. అనూష, డా. సాయికిషోర్, అలాగే ఏఎన్ఎమ్‌లు మరియు ఆశా కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి నుండి ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలను అందించారు.

## రంజాన్ ను సంతోషంగా నిర్వహించుకోవాలి. రంజాన్ కిట్ల పంపిణీ చేసిన చైర్మన్ సీతారాములు..!

పాలేరు రంజాన్ పండుగ ను ముస్లిం లు సంతోషంగా జరుపుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వం సరఫరా చేసిన రంజాన్ కిట్ల ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని పండుగ లను అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసం ను ఘనంగా నిర్వహించుకునేందుకు రంజాన్ ఈద్ ముబారక్ తో కిట్ల ను అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని మతాలను ప్రభుత్వం గౌరవిస్తుందని పేర్కొన్నారు. ముస్లింల కు తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కి ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, జీపీవో షేక్ జానిమియా, కడియాల నరేష్, షేక్ ఖాసింసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం రైతులతోనే సాధ్యం రైతు శిక్షణ కేంద్రం అధికారి అరుణకుమారి..!

పాలేరు ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు రైతులతోనే సాధ్యమని ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం అధికారి అరుణకుమారి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం కేంద్రంలోని రైతు వేదిక లో గురువారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వ్యవసాయ విధానం ను బట్టి ఆరోగ్యం ఉంటుందని అన్నారు. రైతాంగం సేంద్రియ వ్యవసాయం పై దృష్టి సారించాలని సూచించారు. నేలకొండపల్లి రైతాంగం వ్యవసాయం లో వచ్చే మార్పుల ను అమలు చేయటంతో ముందుంటారని పేర్కొన్నారు. రైతాంగం విచక్షణారహితంగా మందులు వాడొద్దని సూచించారు. సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు. వాటి వలన కలిగే ప్రయోజనాలను పొందాలని,సూచించారు. రసాయన ఎరువులు వాడకం వలన కలుషితమైన అహారం ను తింటున్నారని అన్నారు. సమాజం లో భద్రత కలిగిన ఆహారం ను అందించే ఏకైక వ్యక్తి రైతు అన్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని సేంద్రియ సాగు ను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం అధికారిణి అరుణజ్యోతి, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో లు అవినాష్, అరవింద్, శిరిషా, ఈశ్వరీ, రైతు ప్రతినిధులు చింతనిప్పు సైదులు. బాజా నాగేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, రామకృష్ణ. దుంపల సుధాకర్. దేశబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి కల నెరవేర్చేందుకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట డివిజనల్ :తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటకి ఈనెల 17వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేటలో నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించేందుకు విచ్చేయనున్న సందర్భంగా నాయుడుపేట లోని శ్రీనివాస కళ్యాణమండపం లో నియోజకవర్గ రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు మరియు సమన్వయంపై నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులందరినీ కోరుతున్నానని ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ తెలియజేశారు.

## ఆర్డిటి కోసం,లక్ష పోస్టు కార్డుల' ఉద్యమం కళ్యాణదుర్గం న్యాయవాదుల సంపూర్ణ మద్దతు

అనంతపురం జిల్లాలో విశేష సేవలందిస్తున్న ఆర్డిటి సంస్థ ఎఫ్.సి.ఆర్.ఏ (ఎఫ్.సి.ఆర్.ఏ) రిజిస్ట్రేషన్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన 'లక్ష పోస్టు కార్డుల ఉద్యమానికి' కళ్యాణదుర్గం న్యాయవాదులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ భవనంలో న్యాయవాదులతో మాజీ ఎంపీ తలారి రంగయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ. దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న ఆర్డిటి సంస్థకు నిధుల ఇబ్బంది కలగకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లక్ష పోస్ట్ కార్డుల ఉద్యమానికి స్పందించిన న్యాయవాదులు. ఆర్డిటి సంస్థ సేవలను కొనియాడుతూ స్వయంగా పోస్టు కార్డులపై సంతకాలు చేశారు. సేవ్,ఆర్డిటి,ఆర్డీటీ ఎఫ్.సి.ఆర్.ఏ లైసెన్స్‌ను పునరుద్ధరించాలి" అని కోరుతూ రాసిన పోస్టు కార్డులను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు బిటి రామాంజనేయులు,సీనియర్ న్యాయవాదులు దాదాకలందర్, ఎర్రిస్వామి బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి తమ సంఘీభావాన్ని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచే బాధ్యత తీసుకోవాలి..సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ..

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కొత్త పట్టిసీమ సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ సూచించారు. పోలవరం మండలం కొత్తపట్టిసీమ పంచాయతీలో గురువారం వన మహోత్సవ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి తో కలిసి సర్పంచ్ మైగాపుల విజయదుర్గ మొక్కలు నాటారు. అనంతరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి , సర్పంచ్ మైగాపుల విజయదుర్గ లు మాట్లాడుతూ పచ్చని మొక్కలు జీవకోటి జీవన విధానానికి ఎంతగానోఉపయోగపడతాయని, ప్రకృతి సంతుల్యతను కాపాడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మొక్కలు పెంచడం వల్ల కలుగు ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైగాపుల విజయదుర్గ, పోలవరం మండల అధ్యక్షులు సుంకర వెంకటరెడ్డి, యంపిటిసి వలవల వరలక్ష్మి, సీనియర్ నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్, కార్యదర్శి కోటా ప్రసాద్ , ఉపాధిహామీ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జనసేన ఉద్యమి క్రియాశీలక సభ్యత్వం వేగవంతం చేయండి!!

డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్.

:నియోజకవర్గ కేంద్రంలో జనసేన ఉద్యమి క్రియాశీలక సభ్యత్వపై ప్రత్యేక సమావేశం. కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, జనసేన రాష్ట్ర పీఏసీ సభ్యులు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, "ఉద్యమి క్రియశీలక సభ్యత్వ అనంతపురం జిల్లా ఇంచార్జ్ వర్యులు'' డా.పసుపులేటి హరిప్రసాద్ విచ్చేయగా, ప్రత్యేక అతిథిగా జిల్లా జనసేన ముఖ్య నాయకులు కాయగూరల లక్ష్మీపతి హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా.పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జనసేన ఉద్యమి క్రియశీలక సభ్యత్వంను వేగవంతం చేయాలని, జనసేన కార్యకర్తలు, నాయకులు అందరూ సభ్యత్వం యొక్క ప్రయోజనాలను ప్రజలందరికీ తెలియజేసి, ప్రతి కుటుంబానికి సభ్యత్వంను అందజేయాలి అని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేసే దిశగా జనసేన కార్యకర్తలకు, నాయకులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పట్టణ మండల అధ్యక్షులు, జనసేన నాయకులు, కమిటీ సభ్యులు, జనసైనికులు, ఉద్యమి క్రియశీలక వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం

అల్లూరి సీతారామరాజు జిల్లా : అరకు నియోజకవర్గంవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 15 సంవత్సరాలు పూర్తిచేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం అరకులోయ నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల, నియోజకవర్గ స్థాయిలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాలు చేపట్టి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం మాట్లాడుతూ, తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనితీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఆ లక్ష్యంతో ప్రతి కార్యకర్త, అభిమాని మరింత కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి, రాబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్థాయిలో పార్టీకి ఘన విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు కడాలి శివ చలివేంద్రాన్ని ప్రారంభించి, వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రజలు మరియు పర్యాటకులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. అలాగే ఎమ్మెల్యే రేగం మత్యలింగం స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పళ్ళు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎమ్మెల్యే రేగం మత్యలింగం తోపాటు, అరకు సూపర్ జడ్పిటిసి అశోక్, వైసీపీ అల్లూరి జిల్లా నాయకుడు అప్పాలు, వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ చిన్నారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ సి.డి రాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మెంటే మోహన రాజు, వైసిపి అరకులోయ మండల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు ఇతర నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## జనసేన ఉద్యమి సభ్యత్వాలకు యువత ముందుకు రావాలి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పిలుపు

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ముఖ్య అతిథిగా హాజరుకాగా, (నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు). సమావేశ ముఖ్యాంశాలు: సాధకుల కీలక పాత్ర: పార్టీ నిర్మాణంలో 'సాధకులు' అత్యంత కీలకమని, క్షేత్రస్థాయిలో పార్టీకి మరియు ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని నాయకులు సూచించారు. సాధకులు ప్రతి ఇంటికీ వెళ్లి జనసేన ఆశయాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.c ఉద్యమి సభ్యత్వాల నమోదు: సమాజ మార్పు కోసం తపించే ప్రతి ఒక్కరినీ, ముఖ్యంగా యువతను 'ఉద్యమి' సభ్యత్వాల ద్వారా పార్టీలోకి ఆహ్వానించాలని కొణిదెల నాగబాబు తెలిపారు. కేవలం సంఖ్య కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాలపై అవగాహన ఉన్న వ్యక్తులను చేర్చుకోవాలని స్పష్టం చేశారు.c పార్టీ సిద్ధాంతాల అవగాహన: జనసేన పార్టీ ఏడు సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని, కులమతాలకు అతీతమైన రాజకీయం మరియు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తెలిపారు. ముఖ్య అతిథుల ప్రసంగం:కొణిదెల నాగబాబు మాట్లాడుతూ, "పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిజాయితీ గల రాజకీయం కోసం జనసేన కృషి చేస్తోంది. ఉద్యమి సభ్యత్వం అనేది కేవలం ఒక కార్డు మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత," అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ సాధకులు మరియు పిఓసిలు సమన్వయంతో పనిచేసి శ్రీకాకుళం జిల్లాను జనసేనకు బలమైన కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, నియోజకవర్గ పిఓసిలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై త్వరలో పరిష్కరించాలని వినతి పత్రం

మార్చి 12 :యాడికి మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగమైన సిసి రోడ్లు కాలువలు ప్రతి ఎస్సీ కాలనీలలో వేయాలని కోరుతున్నాము. ఒక గ్రామానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తే వాటిలో ఎస్సీల వాటా ఐదు లక్షల రూపాయలు ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు కాలువలు

## వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇందిరమ్మ ఇళ్ళ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



( ఖమ్మం: లోకల్ గైడ్ )మంత్రి తుమ్మల కామెంట్స్...... పేదరికాన్ని ఆసరాగా తీసుకుని పేదల సంఘం ముసుగులో చేసిన దోపిడి దౌర్జన్యం సహించాలా ..నకిలీ భూదాన్ పట్టాలు ఇచ్చి పేదల వద్ద లక్షలు వసూళ్లు చేశారు....అమాయక పేదలను బెదిరించి ఒక్కో స్థలాన్ని పలువురికి అమ్మారు...నీళ్లు కరెంట్ రోడ్లు లేని చోట దుర్భర పరిస్థితుల్లో ఎందుకు ఉండాలి..ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో పేదలు ఆత్మ గౌరవంతో జీవించాలి..శ్రీమతి సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 న వెలుగుమట్ల కాలనీ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం..మోడల్ కాలనీగా నిర్మాణం కమ్యూనిటీ హాల్ షాపింగ్ కాంప్లెక్స్ ..ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు..తెలంగాణ లోనే ఆదర్శంగా వెలుగుమట్ల భూదాన్ కాలనీ నిర్మాణం..మౌలిక సదుపాయాలు కల్పన వేగంగా చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు..రాజకీయ విమర్శలు చేసిన వాళ్ళకు మోడల్ కాలనీ సమాధానం..పేదలను అడ్డు పెట్టుకుని రాజకీయం చేయాలని చూశారు..సోషల్ మీడియా వాళ్ళకు నిజాలు తెలిసాయి .పేదలను మోసం చేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి..

**పోతినేని సుదర్శన్ రావు సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.**



మధిర మార్చి 12 (లోకల్ గైడ్):సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం స్థానిక బోడెపుడి భవన్ నందు జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో మొక్కజొన్న పంట ఇప్పటికే చేతికి వచ్చింది. ఆరు కాలమ్స్ శ్రమించిన మొక్కజొన్న రైతు తక్కువ ధరలకే ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఖమ్మం జిల్లాలో అత్యధికంగా సాగు చేసిన మొక్కజొన్న పంట కొనుగోలు కోసం కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.రైతులకు అందించాల్సిన పంట సహాయాన్ని కాలం గడిచిపోయినప్పటికీ అందించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు.రాష్ట్రంలో ప్రజా సంక్షేమం రైతు సంక్షేమం గురించి ఆలోచించకుండా రోజువారి రాజకీయాల్లో మంత్రులు ఎవరికి వారు బిజీగా ఉన్నారని అన్నారు.ప్రభుత్వం రైతాంగం పై పేద ప్రజలపై యుద్ధం ప్రకటించినట్లు కనపడుతోందని అన్నారు.యూరియా అందించడంలోనూ రుణమాఫీ చేయడంలోనూ పంట సహాయము అందించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు,పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, దివెల వీరయ్య, మంద సైదులు,డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య,కిలారి సురేష్,పట్టణ కార్యదర్శి పడకంటి మురళి,ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ఓట్ల శంకర్రావు బంధం శ్రీనివాసరావు గౌర్రాజు ధనలక్ష్మి,గుండ్లపల్లి రమణమ్మ, హనుమంతరావు,వెంకట్రావు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వం యువజన కాంగ్రెస్ నాయకుడు బోడేపూడి రాజా



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : గత కొన్ని రోజులుగా వెలుగుమట్ల భూదాన భూమి వివాదంలో జరుగుతున్న పోరాటంలో పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడి వారిని గెలిపించింది . కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపించింది . అర్హులైన నిరుపేదలకు కూలగొట్టిన స్థలంలోనే ఇంటి పట్టాలను మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలతో ఇంటిని నిర్మించడం చాలా సంతోషకరంగా ఉందని మన ప్రియతమ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఖమ్మం మంత్రులు బట్టి , తుమ్మల , పొంగులేటి కార్యచరణ చేపట్టి పేదల ఇంటికాలను నెరవేర్చారని పేర్కొన్నారు . హైడ్రామాను క్రియేట్ చేసి ప్రతిపక్ష నాయకులు ఎన్ని ఆటలు ఆడిన దానిని ఛేదించుకుంటూ మన ముగ్గురు మంత్రులు పేదల పక్షాన నిలబడ్డారు . భూదాన భూమి సమస్యలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు . ప్రతిపక్ష రాజకీయ పార్టీలు , కుల సంఘల నాయకులు వారి రాజకీయ పలుకుబడి కొరకు ఎన్నో ఎత్తుగడలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం చేశారు . కొంతమంది సోషల్ మీడియాను వేదికగా చేసుకుని అదే పనిగా పెట్టుకున్నారు . వారికి ఇదొక గుణపాఠం చెప్పిందన్నారు . ఈ కార్యక్రమంలో వీర , రామకృష్ణ లు పాల్గొన్నారు .

## పెనుబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్ లు పెన్నుల పంపిణీ చేసిన...

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాఘమయి



పెనుబల్లి:లోకల్ గైడ్ : ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెనుబల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్నులను అందించిన రాగమయి .సత్తుపల్లి నియోజకవర్గ 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలియజేసిన రాగమయి దయానంద్ . ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీఓ, ఎంఈఓ పాఠశాల ప్రిన్సిపాల్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

## లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి..



మధిర,మార్చి 12 ( లోకల్ గైడ్): మధిర లో ఈ నెల 28 న జరగనున్న మొదటి మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని మధిర కోర్టు న్యాయమూర్తి వేముల దీప్తి కోరారు.గురువారం స్థానిక ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన మెగా లోక్ అదాలత్ సన్నాహక సమావేశం లో వారు మాట్లాడారు.లోక్ అదాలత్ విజయవంతానికి పోలీస్ సిబ్బంది,ఎక్సైజ్ అధికారులు,న్యాయవాదులు,కోర్టు సిబ్బంది అందరూ సమన్వయం తో పని చేయాలని సూచించారు.ప్రజల న్యాయ వివాదాల త్వరగా పరిష్కారం అయ్యేందుకు లోక్ అదాలత్ ఒక ప్రధాన వేదికగా నిలుస్తుందన్నారు.రాజీ పడదగ్గ కేసులైన క్రిమినల్,సివిల్, ఎన్.ఐ యాక్ట్,ప్రమాద బీమా,వివాహ,కుటుంబ తగాదాలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఈ సమావేశం లో బార్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ బి.పుల్లారావు, మధిర సి.ఐ లు డి.మధు,డి.రమేష్,ఎస్.ఐ లు పవన్,రమేష్ కుమార్,సాయిరాం,జనార్ధన్ రెడ్డి,వెంకన్న,లక్ష్మీ భార్గవి,రమేష్, న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది,కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు...

# ప్రత్యేక ప్రణాళికలను అమలు చేద్దాం, ప్రగతిని సాధిద్దాం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**అట్టహాసంగా సాగిన ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు.**





నిర్మల్ : లోకల్ గైడ్ : "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని అమలుచేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రగతిని సాధిద్దామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం, నిర్మల్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో, ఇటీవలి ఎన్నికైన గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు చిన్నారులచే ప్రదర్శింపబడిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వీరికి కలెక్టర్, ఎమ్మెల్యే లు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రత్యేక ప్రణాళికలో భాగంగా జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజల్లో ఉన్న అనారోగ్య సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులందరికీ పంచాయతీరాజ్ మున్సిపల్ చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

**ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి:**

**నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం గొప్ప విషయం అని, నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అంతా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, పరిష్కరించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి కృషి చేయాలని. అధికారులు పెండింగ్లో ఉన్న ఫైల్స్ అన్నింటిని 99 రోజుల ప్రణాళికలో భాగంగా పుష్కరించాలని తెలిపారు.

**అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి:**

**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.**

ప్రజా సంక్షేమానికై, అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అన్నారు. ఇటీవలి స్థానిక సంస్థల్లో ఎన్నికైన వారిలో ఎక్కువ శాతం యువత ఉన్నారని. వీరంతా ఉత్సాహంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ పథకాల అమలులో కృషి చేయాలని ఆయన తెలిపారు.

**గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే ముఖ్యపాత్ర:**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తనులుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు గ్రామసభలు నిర్వహిస్తూ, గ్రామంలోని సమస్యలను తెరుసుకొని పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా, వారికి పరిపాలన జ్ఞానం పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాకు నిధులు తీసుకురావడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ ను అభివృద్ధి పథంలో నడిపిన ప్రజాప్రతినిధులను, సన్మానించి అభినందించారు. అధికారులు ప్రజల విలువైన భాగస్వామ్యంతోనే పెంబి ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ వైపు పయనించిందని కొనియాడారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో అద్భుత ప్రగతి కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులకు జ్ఞాపికలు అందించి, సన్మానించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం శాఖల వారీగా సర్పంచులు ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య, అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ దత్తాత్రి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మెన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు....

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కూసుమంచి: లోకల్ గైడ్:అర్హులైన పేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరువర్షాకాలం నాటికి మల్లాయిగూడెం బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తికూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటకూసుమంచి, పేదలు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా పాలేరు గ్రామంలో మంత్రి వర్యులు పర్యటించి 5 కోట్లతో పాలేరు సరస్సు వద్ద చేపట్టనున్న పర్యాటక సౌకర్యాల అభివృద్ధి పనులకు, మల్లాయి గూడెం గ్రామంలో మల్లాయిగూడెం నుండి ఆంజనేయస్వామి దేవాలయం వరకు కోటి 35 లక్షలతో



నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గట్టుసింగారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ నియంత్రికల మరమ్మతుల కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూపాలేరు లేక్ ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ప్రజలు, పర్యాటకులు ఆహ్లాదంగా గడిపే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. లేక్ దగ్గర చేపట్టే పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లాన్ పరిశీలించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలం నాటికి మల్లాయి గూడెం గ్రామంలో కోటి 35 లక్షలతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామాలకు గత నెలన్నర రోజులలో నిధులు విడుదలయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని అన్నారు. మల్లాయిగూడెం గ్రామ పరిధిలో దాదాపు 13 కోట్ల రూపాయలతో ఇప్పటి వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.పేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆడ బిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసిన ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని తెలిపారు. గట్టుసింగారం గ్రామంలో పట్టాలు లేకుండా నిరుపేదలు ఎవరైనా ఉంటే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి పట్టాలు అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా బోరు మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మల్లాయిగూడెం నుంచి ఆంజనేయస్వామి టెంపుల్ వరకు కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టిన బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, రాబోయే వానాకాలం కంటే ముందే ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, పాలక వర్గానికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే ఐదు సంవత్సరాలు బాగా పనిచేసి ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం గట్టు సింగారం వద్ద ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రవి కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి ఎస్సై బైరు గోపి జన్మదిన వేడుకలు ఘనంగా -సర్పంచ్ హిరలాల్, రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 12 : కారేపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై ) బైరు గోపి పుట్టినరోజు సందర్భంగా భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ , సూర్యతండా సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్ సమక్షంలో ఎస్సై తో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి చిరు సన్మానం చేశారు. ఈ సందర్భం గా సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రజా సంరక్షణకై అణ్యాన్ని ఎదురిస్తూ న్యాయం కోసం పోరాడుతూ , మానవత దృక్పథం తో అనేక సేవలు చేస్తూ, సింగరేణి మండల అభివృద్ధి లో భాగస్వాములు అవుతున్న ఎస్సై బైరు గోపి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషం గా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, గాంధీ , గౌస్ , రాంబాబు , ప్రసాద్ , శంకర్ , ఈశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా క్రీడలు, స్వయం ఉపాధి వైపు యువత నడవాలి




మిడ్జిల్ మార్చి 12(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల కేంద్రంలోని కటోనిగడ్డ తాండలో మై భారత్ మరియు బంజారా యువజన సంఘం ఆధ్వర్యంలో యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాండలోని యువతకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని నిర్వాహకులు సూచించారు. అలాగే యువత తమ ప్రతిభను క్రీడా రంగంలో చాటుకొని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

